ఈనాడు తూర్పుగోదావరి

మంగళవారం 29 ఆగస్టు 2017 16 పేజీలు

అభివృద్ధే లక్ష్యంగా అంత్యోదయ

◆ జిల్లాలో 214 గ్రామాలు ఎంపిక ◆ ఆదాయ వనరులు పెంచి పేదరిక నిర్మూలనకు చర్యలు



ముమ్మిడివరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఆదాయ వనరులు పెంచి ప్రతి కుటుంబానికీ ఆర్థిక భరోసా కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఆ దిశగా ఇప్పటికే పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా గ్రామాల సంపూర్ణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో మిషన్ అంత్యోదయ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అమలు చేయనుంది. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజలకు అన్ని వసతులు కల్పించడంతో పాటు పేదరిక నిర్మూలన కోసం వారు ఆదాయాన్ని పెంచుకునే విధంగా మార్గాలను దరిచేర్చాలన్నది (మిగతా 7లో)

నేడే పోలింగ్



ఈవీఎంలు, ఇతర సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్తున్న సిబ్బంది

➜ కాకినాడ నగరపాలక ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

➜ ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్

ఎన్నికలు జరగనున్న డివిజన్లు	48
మొత్తం ఓటర్లు	2,29,373 మంది
పోలింగ్ కేంద్రాలు	196

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్, కాకినాడ నగరం

కాకినాడ నగరపాలక ఎన్నికలకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఇటు రాజకీయ పార్టీల నేతలు, అభ్యర్థులు, అటు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. మొత్తం 48 డివిజన్లలో ఏర్పాటు చేసిన 196 కేంద్రాల్లో పోలింగ్ జరగనుంది. పోలింగ్ నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎన్నికల పరిశీలకుడు కేవీ రమణ, సహాయ ఎన్నికల అథారిటీ, నగరపాలక కమిషనర్ అలీంబాషా పర్యవేక్షణలో సోమవారం పోలింగ్‌కు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. రంగరాయ వైద్య కళాశాలలో పోలింగ్ సిబ్బంది, అధికారులకు ఈవీఎంలతో పాటు ఇతర సామగ్రిని అందజేశారు. సిబ్బందిని ఆర్టీసీ బస్సుల్లో ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. జేఎన్‌టీయూకేలో వెబ్‌కాస్టింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు సౌకర్యం పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ సందర్భంగా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. తొలుత సరిపడా బస్సులు లేకపోవడంతో సిబ్బంది ఇబ్బందులకు గురయ్యారు. బస్సులపై రూట్ నంబర్లు లేకపోవడంతో ఎందులో వెళ్లాలో తెలియక సిబ్బంది అయోమయానికి గురయ్యారు. నగరంలో పోలీసు బందోబస్తును జిల్లా ఎస్పీ విశాల్ గున్ని పర్యవేక్షిస్తున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచారు.



కాకినాడ నగరం రామారావుపేట పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లలో నిమగ్నమైన సిబ్బంది

మద్యం దుకాణాల మూసివేత

నగరంలో మద్యం దుకాణాలు మూతపడ్డాయి. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు వీటిని మూసివేయనున్నారు. నగరంతో పాటు శివార్లలో 12 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం ఎస్పీ విశాల్ గున్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు చేపట్టేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.



రంగరాయ కళాశాల ఆవరణలో ఈవీఎంలను తనిఖీ చేసుకుంటున్న పోలింగ్ సిబ్బంది

అభ్యర్థులు, నేతల సన్నద్ధం

ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీని కోసం వాహనాలను సిద్ధం చేశారు. నగరంలో సోమవారం కూడా ప్రలోభాల పర్వం కొనసాగింది. ప్రధాన పార్టీల ఎన్నికల శిబిరాల వద్దే ఓటర్లకు నగదు పంపిణీ జరిగింది. అభ్యర్థులు తమ తరపున పోలింగ్ ఏజెంట్ల నియామక ప్రక్రియలో నిమగ్నమయ్యారు. ప్రచారం ముగియడంతో రహస్యంగా ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మద్యం పంపిణీకి కూడా తెరతీశారు. కొన్ని డివిజన్లలో పలువురికి భోజన సదుపాయం కూడా కల్పించారు.



సర్వం సిద్ధం

◆ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

◆ సున్నితమైన ప్రాంతాల్లో గట్టి భద్రత

◆ 'ఈనాడు-ఈటీవీ' ముఖాముఖిలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా

ఈనాడు, కాకినాడ

కాకినాడ నగరపాలక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఓటర్లకు అందుబాటులో ఉండేలా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాకినాడ ఎన్నికల నిర్వహణపై సోమవారం కలెక్టర్ 'ఈనాడు-ఈటీవీ' ముఖాముఖిలో మాట్లాడారు.

✦ **ఈనాడు:** నగరపాలక ఎన్నికలకు ఎలాంటి ఏర్పాట్లు చేశారు ?

కలెక్టర్: ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేశాం. పోలింగ్ సిబ్బందికి అన్ని స్థాయిల్లో అవసరమైన శిక్షణ ఇచ్చాం. సోమవారం (మిగతా 7లో)

వ్యాధులపై పోరులో ముందడుగు

ఎంఆర్ టీకాల కార్యక్రమంలో రాష్ట్రంలో జిల్లాకు ప్రథమ స్థానం



విద్యార్థినికి టీకా వేస్తున్న ఆరోగ్య కార్యకర్త

ఈనాడు, రాజమహేంద్రవరం

జిల్లాలో ఎంఆర్ టీకాల కార్యక్రమం విజయవంతంగా సాగుతోంది. ఇప్పటి వరకు చిన్నారులకు చేపట్టిన టీకాల్లో జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల వయసు గల చిన్నారులకు ఎంఆర్ టీకా వేయడం ద్వారా తట్టు, రుబెల్లా వ్యాధి రాకుండా తరిమికొట్టాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం విజయవంతంగా నిర్వహిస్తోంది. ఆగస్టు ఒకటో తేదీ నుంచి సెప్టెంబరు ఎనిమిదో తేదీ వరకు చేపట్టనున్న ఈ కార్యక్రమంపై ప్రజల్లో సైతం చైతన్యం వెల్లివిరిసింది. జిల్లాలో 15 ఏళ్లలోపు చిన్నారులు 11,85,534 మంది ఉండగా వీరందరికీ టీకాలు వేయాలని (మిగతా 7లో)

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్

(వివరాలు 3వ పేజీలో)

పోలీసుల చట్రంలో కిర్లంపూడి 12లో



నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా ఘన విజయం సందర్భంగా సోమవారం కాకినాడలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి జవహర్, నామన రాంబాబు, గోరంట్ల, చిక్కాల తదితరులు -3లో

CLASSIFIEDS

AUTOMOTIVE

VEHICLES FOR SALE

మంచిరన్నింగ్ కండీషన్‌లో ఉన్న 1997 మోడల్ Leyland Tank Truck-12 KL అమ్మకమునకు కలదు. (N.R.Rama Rao). Cont: 98488 85955.

BUSINESS SERVICES

BUSINESS OFFER

రూ.75,000/-లకే పేపర్ ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం. గవర్నమెంట్ రిజిస్టర్డ్ కంపెనీ. సంప్ర‌॥ 91548 29851.

EDUCATION

ఇవాంజిలిన్ ఇన్‌స్టిట్యూట్: కంప్యూటర్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, డిస్టెన్స్ ఎడ్యుకేషన్, డ్రైవింగ్ స్కూల్. SK జ్యూయలర్స్ ప్రక్కన, బొమ్మూరు. ✆ 91331 00031, 90599 90927.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647,79953 92747.

PEOPLE CARE

OLD AGE HOME

చేయూత హోంకేర్ & ఓల్డేజ్‌హోమ్ వృద్ధులకు, మంచాన ఉన్నవార్కి 24 గం॥ నర్సులు, ఆయాలు, అటెండర్స్‌తో సేవలు & మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 89779 27555, 94936 36855.

గాయత్రి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులు, బెడ్‌పేషంట్లకు 24 గం॥ మీ ఇంటి వద్దకు అన్నిరకముల సేవలు చేయుటకు ఆయాలు/ అటెండర్లను పంపగలము. ✆ 96038 53355, 91337 03355.

REAL ESTATE

AP రాజధానిలో మంగళగిరికి, 4 కి.మీ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు పులింగ్ ఆనుకొని డ్యూప్లెక్స్ విల్లాస్ 64 లక్షలు ఓపెన్ ప్లాట్స్. గ॥ 9000/- 90% బ్యాంక్ లోన్ ✆ 92464 70909.

PLOT FOR SALE

ఫ్లాష్... ఫ్లాష్... RJY నన్నయ్య యూనివర్శిటీకి అతి దగ్గరలో 50 వేలు కట్టి ప్లాటు రిజిస్ట్రేషన్ చేయించుకోండి. మిగిలిన పేమెంట్ నెలనెలా కట్టుకునే సువర్ణావకాశం. M.N.Rao. ✆ 93901 15555, 73829 28298.

ఫ్లాష్... ఫ్లాష్... Rjy GUDA (గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) పరిధిలో కాబోయే Smart City 6 Lines హైవే (NH-16)కి GIET/GSL మెడికల్ కాలేజ్/ నన్నయ యూనివర్శిటీకి అతి దగ్గరలో తక్కువ రేట్లకే Open Plots ★ 90% బ్యాంక్ లోన్, 40 వేలకే అగ్రిమెంట్. ✆ 84639 95599.

మోరంపూడి, దివాన్‌చెరువు, రాజానగరం నందు ఇండ్ల స్థలములు 165, 200, 220, 240, 267 గ॥ బ్యాంకు లోన్ సదుపాయంతో సువర్ణభూమి లే-అవుట్ నందు అమ్మకానికి కలవు. ✆ 90005 72238, 89777 76060.

వినాయక చవితి శుభాకాంక్షలతో కేవలం 1 లక్షా 60 వేలకే 111 చ॥గ॥ ఇంటి స్థలం. ప్రగతి ఇంజినీరింగ్ కాలేజి దగ్గర, ADB రోడ్డుకి చేరువలో, ఫ్రీ సైట్ విజిట్‌కై. శ్రీకృష్ణా హౌసింగ్. సెల్: 99483 27270.

వినాయకచవితి సందర్భంగా మా దగ్గర ప్లాట్ కొన్నవారికి 1/4 Kg. వినాయకుడి వెండి విగ్రహం ఇవ్వబడును. GSL మెడికల్ కాలేజీ ఎదురుగా DTCP అప్రూవల్ ప్లాట్స్ కేవలం 50 వేలకే బుకింగ్. 90% లోన్ సదుపాయం. ✆ 81436 33335, Rjy.

RJY పరిధిలో "దివాన్‌చెరువు", BVC కాలేజ్ ఎదుట, రాజానగరంలో గల మా DTCP ప్లాట్లు 40 మరియు 33 అ॥ల తారు రోడ్డు, 100% లోన్ సౌకర్యం, Spot రిజి॥ కలవు. ✆ 98668 61196.

REPAIRS

LED, LCD లు, A/C లు ఫ్రిజ్‌లు, మైక్రోవోవెన్లు అన్ని కంపెనీలు సీనియర్‌తో మీ ఇంటి వద్దనే రిపేర్. Specialist "LED, LCD" లు గ్యారంటీగా చేయును. బాలాజీ ఎలక్ట్రానిక్స్. ✆ 74163 46036.

JOBS

WE REQUIRE Store Incharge (MBA Qualification) 2 Senior Accountants. Good Experience & Good Salary. Jain Silk Palace, Nr. Apollo, Main Road, Kkd.

Wanted Data Entry Operators. Skills: Typing Speed 35+ WPM, Good Commanding in English. Kkd, Cont: 0884-2388877, 97051 13200.

వర్క్ ఫ్రం హోమ్ (పార్ట్/ఫుల్ టైమ్) వెల్‌నెస్ ఇండస్ట్రీలో వెల్‌నెస్ కోచ్‌లుగా పనిచేయుటకు కావలెను. 18 సం॥లు నిండిన అందరూ అర్హులే. ట్రైనింగ్ ఇవ్వబడును. సం॥ Rjy. ✆ 97058 77799.

రాజమండ్రి, కాకినాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గం॥లు - 7,000/-, 12 గం॥లు - 10,000. ✆ 94932 67676, 83309 64800.

సరైన ఉద్యోగం కోసం సమయం & డబ్బు వృథా చేస్తూ అలసిపోయారా? కేవలం 3 నెలల్లో ప్రముఖ కంపెనీలలో ఖచ్చితంగా ఉద్యోగం పొందేందుకు Grow శిక్షణలో జాయిన్ అవ్వండి. లేదా www.grow.org.inలో మీ పేరు నమోదు చేసుకోండి. RJY-91777 54681, KKD-84999 03308.

మీ జిల్లాలోని మా కంపెనీలో జాబ్‌చేయుటకు సూ॥వైజర్స్, కం॥ ఆపరేటర్స్, టీంలీడర్స్, ఇంచార్జెస్, రిసెప్షనిస్టు కావలెను. జీ: 13,000 + OT + రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9949781897

రాజమండ్రి రైల్వే పార్శిల్ ఆఫీస్ ఎదురుగా గల సిరి గెస్ట్‌హౌస్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్ కావలెను. రాజమండ్రిలోవారు మాత్రమే సం॥ రత్నం ఎంటర్‌ప్రైజెస్, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్‌స్టాండ్, రాజమండ్రి.

RJY MCV బజాజ్ షోరూమ్‌వారి RJY, రావులపాలెం, జగ్గంపేట, మండపేట బ్రాంచిలలో పనిచేయుటకు 1) అకౌంటెంట్స్-4 (Tally must), 2) ఆఫీస్ అసిస్టెంట్స్ (F)-5 గుడ్ లుకింగ్, రైటింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, Qul: డిగ్రీ, 3) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-10, 4) కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్-6, Qua: ఇంటర్/డిగ్రీ, 5) సీనియర్ మెకానిక్స్-4, 6) జూనియర్ మెకానిక్స్-4. Cont: 9.30 am to 6.00 pm. RTC కాంప్లెక్స్ రోడ్, Rjy. ✆ 96527 35544.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడ/ మగవారు కావలెను. జీ: 9 వేలు, భో+వసతి ఫ్రీ. ✆ 70320 25222.

ప్రముఖ కం॥లో సూ॥వైజర్స్, పాకర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడర్స్ కావలెను. జీ॥ 16 వేలు OT తో ఆపైన. రూం + భో ఫ్రీ. Q: 5th ఆపైన. 9014721651, 8142085478

ప్లంబింగ్, హార్డ్‌వేర్, పెయింట్స్, టైల్స్ సేల్స్ నందు పనిచేయుటకు అనుభవంగల స్త్రీ/పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, భోజనం + వసతి ఫ్రీ. ✆ 99488 88883, కాకినాడ.

సేల్స్ బాయ్స్: కాకినాడ, భానుగుడి జంక్షన్ వద్ద శ్యామలా డ్రై ఫ్రూట్స్‌లో పనిచేయుటకు 18-30 సం॥ వయస్సువారు కావలెను. జీతం: 6,000/- - 8,000/-. సంప్రదించండి: 81434 99115, 94913 85148.

ఉద్యోగాలు మా సంస్థలో మీ సొంత మండలాల్లో D.O ఉద్యోగాలకై 7th to డిగ్రీ స్త్రీ/పు జీతం 10000/- ఫోన్/మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. Cont:7893866238

ఒక పాన్ ఇండియా బెస్ట్ MNC లాజిస్టిక్స్ కంపెనీ అయిన ఎగ్జిమ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ తమ కాకినాడ బ్రాంచి కొరకు 5-8 సంవత్సరాల అనుభవమున్న బిజినెస్ డెవలప్‌మెంట్ (ట్రాన్స్‌పోర్టేషన్ / ఫ్రైట్ ఫార్వర్డింగ్) & ట్రాఫిక్ సిబ్బంది కొరకు అన్వేషిస్తున్నది. ఆసక్తిగల అభ్యర్థులు 9238089018 పై సంప్రదించవచ్చు. లేదా తమ CV లను hr@eximlogistics.in కు పంపవచ్చును.

రాజమండ్రి, కోరుకొండ, కాకినాడ, తునిలలో ప్ర॥ కం॥లు, ATMలలో సెక్యూరిటీ గార్డ్స్, సె॥ సూపర్‌వైజర్స్ - జీ: 6500 to 9500/-, రూం+భో+వ. రాజ్ సెక్యూరిటీ, దేవిచౌక్, Rjy, ✆ 93922 69369.

షిప్‌పై ఉద్యోగం 10th పాస్ అయినా యువకులు మర్చంట్ నేవీలో చేరండి మంచి ఉద్యోగం ఉత్తమ జీతము వయస్సు 17-25 సం.లు Call: 09632199883

తుని గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర గల ఆఫీసులో ఆఫీస్ ఇన్‌ఛార్జ్/ టెలీకాలర్స్ కంప్యూటర్ అనుభవం గల స్త్రీలు కావలెను. సాలరీ: 5 వేలు - 15 వేలు + ఉచిత వసతి. ✆ 94900 59326.

ప॥గో॥జిల్లా పాలకొల్లులో ప్రముఖ మల్టీక్యూషన్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి కుక్స్, క్లీనర్స్, వెయిటర్స్ కావలెను. ✆ 98489 84488.

హైదరాబాదులోని కళాశాలలో క్లీనింగ్ సెక్షన్‌లో పనిచేయుటకు సిబ్బంది కావలెను. మంచి వేతనము, ఉచిత వసతి & భోజనం కలదు. Ph: 9666654534

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

అమలాపురం ప్రముఖ షాపింగ్‌మాల్ నందు పనిచేయుటకు సీనియర్ & జూనియర్ స్త్రీ/పు సేల్స్‌మెన్స్ కావలెను. (శారీస్, కిడ్స్, జెంట్స్). ఆకర్షణీయమైన జీతం + కమీషన్. ✆ 88854 02224, 92924 55135.

రాజమండ్రిలో ప్రముఖ విద్యా సంస్థలో పనిచేయుటకు క్లీనర్స్, వాచ్‌మెన్ కావలెను. A.C.గార్డెన్స్, ధవళేశ్వరం, బొమ్మూరు ఏరియాలలోనివారు మాత్రమే సంప్రదించండి. ✆ 98496 39981.

మండపేట, రావులపాలెం, రాజోలు ఏరియాలలో M&N మోటార్స్‌నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 1 లేదా 2 సం॥రాల అనుభవం. ✆ 89780 22449.

ప్రైవేట్ LTD కం॥లో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, ఆఫీస్ బాయ్స్, ఇన్‌చార్జ్, హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. జీ: 15800/- OTతో అదనం. రూం+భోజనం ఫ్రీ. Q: 5th - డిగ్రీ. సంప్ర: 8125286478, 7842422290.

మా రైసుమిల్లునందు పనిచేయుటకు A.C.లు రిపేర్ చెయ్యగల టెక్నీషియన్ కావలెను. సమీర ఆగ్రో ఇండస్ట్రీస్, రాజానగరం. సెల్: 99633 96988, 93928 11822.

కాకినాడలో కన్‌స్ట్రక్షన్స్ ఆఫీస్‌నందు పనిచేయుటకు Diploma in Civil Engineering మరియు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన యువకుడు కావలెను. ✆ 90321 87888.

కాకినాడ త్రివేణి సూపర్‌స్పెషాలిటీ దంత వైద్యశాలలో పనిచేయుటకు GNM, ANM చేసిన నర్సులు, డెంటల్ ఛైర్ సైడ్ అసిస్టెంట్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఇంటర్వ్యూ: ఆగస్టు 30, 31 తేదీలలో ఉ॥ 10 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు. అడ్రస్: 2-16-1, కనకదుర్గ గుడి ఎదురుగా, శిరంగువారి వీధి, వెంకట్‌నగర్, ఆదిత్య స్కూల్ వద్ద, కాకినాడ. సెల్: 91770 87777.

DRIVERS

కాకినాడలో SWIFT ZDI + ఆటోగేర్ కారు నడుపుటకు డ్రైవర్ (యువకుడు) కావలెను. కాకినాడ సిటీ వారికి ప్రాధాన్యత. Cont: 90321 87888.

FACULTY / TEACHERS

WANTED TEACHERS Ist to 7th E.M. School, Maths, Social, Science. Free Accommodation, Salary is Negotiable. Email: syam.satti@gmail.com, Cell: 99083 04734.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు శ్రీరంగం రామేశ్వరం + 30 క్షేత్రాలు, సెప్టెంబర్ 15న AC యాత్ర, సెప్టెంబర్ 4న గోవాసిటి + కర్ణాటక శ్రీరంగపట్నం + 20 క్షే॥ AC యాత్ర. లక్ష్మీటూర్స్ ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రేపు భవిష్యనిధి కార్యాలయం వద్ద ధర్నా

దానవాయిపేట(రాజమహేంద్రవరం): ఈపీఎఫ్ కార్మికులకు కనీస పింఛను రూ.6,500 ఇవ్వాలనే ప్రధాన డిమాండ్‌తో జిల్లా పింఛనుదార్ల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన ధర్నా నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ మోహనరావు, సత్యనారాయణ రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక దానవాయిపేటలోని ప్రాంతీయ ప్రావిడెంటు ఫండ్ కార్యాలయం వద్ద బుధవారం ఉదయం 10 గంటలకు ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ఈపీఎఫ్ పింఛనుదారులు అందరూ తప్పక పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

రాజమహేంద్రవరంలో సెప్టెంబర్ 03న రజక వధూవరుల వివాహ పరిచయ వేదిక

రజక కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడు పెళ్లిపందిరి.నెట్ రాజమహేంద్రవరంలో సెప్టెంబర్ 03న పరిచయవేదిక నిర్వహిస్తుంది. **వేదిక:** రివర్‌బే టార్పెడో డెక్ ఫంక్షన్ హాల్, గౌతమ్ ఘాట్ దగ్గర, రాజమహేంద్రవరం. **ప్రత్యేకతలివీ.....** వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి. రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి. మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, డోర్ నెం.6-5-5, ఇన్నీస్‌పేట, శ్యామల టాకీస్ ఎదురుగా, రాజమహేంద్రవరం. ఫోన్స్ : 8008551135, కాకినాడ : 8008550135, భీమవరం : 8008550136, తాడేపల్లిగూడెం : 8008551136, ఏలూరు : 7995002796, విశాఖపట్నం : 8008550215, విజయవాడ : 8008003509. వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net



పునరావాస కేంద్రాన్ని ప్రారంభించిన మేయర్ రజనీశేషసాయి

జంతువుల పునరావాస కేంద్రం ప్రారంభం

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ: రాజమహేంద్రవరంలో పందులు, పశువులను తరలించేందుకు రాజానగరం పరిధిలోని కొండగుంటూరు వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సోమవారం మేయర్ పంతం రజనీశేషసాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో సమస్యలు పరిష్కరించడంలో భాగంగా జంతువుల పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడికి తరలించిన మూగ జీవులకు సంరక్షణతోపాటు సరైన పోషణ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే విద్యుత్తు, నీటి సరఫరా తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కమిషనర్ విజయ్‌రామరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రహదారిపైకి పంటకాలువ నీరు

కోలమూరు(క్వారీసెంటర్), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణ మండలం కోలమూరు వద్ద రహదారిపై సుమారు రెండు గంటలపాటు నీరు ఏరులై పారింది. దీంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి శ్రీరామమూర్తి, వీఆర్వో శంకరరావు సిబ్బందితో అక్కడకు చేరుకున్నారు. ఈ నీరు పంట కాలువ నుంచి వస్తుందనే విషయాన్ని తెలుసుకుని జలవనరుల శాఖ వారిని సంప్రదించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం చాగల్నాడు ఎత్తిపోతల పథకం ద్వారా పంటపొలాలకు నీరు వెళ్లే కాలువ పూర్తిగా నిండిపోవడంతో కాలువ గట్టు కోతకు గురవుతుందనే ఉద్దేశంతో అత్యవసర గేటు ఎత్తివేశామని చెప్పారు. ఈ కాలువ నిండిపోవడానికి కారణం పాలచర్ల వద్ద నీరు ఎత్తి పోసేందుకు విద్యుత్తు సరఫరా లేక పోవడమేనని తెలిపారు. అనంతరం పంచాయతీ సిబ్బంది అత్యవసర గేటు వద్దకు చేరుకుని రోడ్డుపై నీరుపారడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని జలవనరుల శాఖ సిబ్బందికి తెలియజేశారు. దీంతో గేటును మూసివేయడంతో వరద తగ్గింది.



కోలమూరు వద్ద రహదారిపై పారుతున్న నీరు



వాగులో కొట్టుకుపోతున్న ఆటో

వాగులో కొట్టుకుపోయిన ఆటో

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మండలంలో పలు చోట్ల సోమవారం భారీ వర్షం కురవడంతో వాగులు పొంగిపొర్లాయి. రాజవొమ్మంగి శివారున వట్టిగడ్డ రిజర్వాయర్ పొర్లు కాలువ, శరభవరం కాలువ, లబ్బర్తి కాలువ, జడ్డంగి మడేరు కాలువలు ఉద్ధృతంగా ప్రవహించాయి. లబ్బర్తి కాలువ కల్వర్టుపై బియ్యం బస్తాలతో వెళ్తున్న ఆటో కొట్టుకుపోగా, అందులోని వ్యక్తులు సురక్షితంగా బయటపడ్డారు. రాజవొమ్మంగిలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వర్షం పడటంతో జనజీవనం స్తంభించింది.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ తూర్పుగోదావరి జోన్ రైతు ధర రూ. 3-59 పై॥

★ గోదావరి జోన్ రైతు ధర రూ. 3-59 పై॥

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	8,600
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	10,000
గటగట	6,000
కొత్తకాయ:	
గండేరా	9,500
గటగట	6,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	7,000 -7,500
కొత్త(పచ్చి)కాయ	8,000-8,200
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	400	200
చక్రకేళి (తెలుపు)	400	150
చక్రకేళి (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
భుషావళి	250	100
దేశవాళి (కూరఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	88-00
రిటైల్ లైవ్	103-00
డ్రెస్డ్	144-00
స్కిన్‌లెస్	170-00

రొయ్యల ధరలు - అమలాపురం

వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్ -	620	42 కౌంట్ -	390	63-70 కౌంట్ -	310
25 కౌంట్ -	520	43-45 కౌంట్ -	380	73-80 కౌంట్ -	290
30 కౌంట్ -	450	46-47 కౌంట్ -	370	83-90 కౌంట్ -	270
32 కౌంట్ -	430	50 కౌంట్ -	360	93-100 కౌంట్ -	250
40 కౌంట్ -	410	51-60 కౌంట్ -	330		

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు

ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్

విశాఖపట్నం: ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు.

ఫీజు : రూ. 9500/-

శిక్షణ కాలం: 3 రోజులు (సెప్టెంబరు 1, 2, 3 తేదీలు)

సమయం: ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు.

శిక్షణ స్థలం : డాల్ఫిన్ హోటల్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం.

● రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ ఈ నెల 31.

వివరాలకు 80085 00280, 961877 5577 నంబరులో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు.

ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు VSP2 అని స్పేస్ ఇచ్చి మీ పూర్తి పేరు టైప్ చేసి 56263579 కు SMS చేయండి. ఉదా: VSP2 B.SRINIVAS

నంద్యాలలో తెదేపా విజయంపై హర్షం

పార్టీ జిల్లా కార్యాలయంలో సంబరాలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా విజయం సాధించడంతో పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం సంబరాలు చేసుకున్నారు. తొలి రౌండ్ నుంచి తెదేపా అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి ఆధిక్యంలో ఉండటంతో పెద్దఎత్తున పార్టీ శ్రేణులు కార్యాలయానికి తరలివచ్చారు. బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి కేఎస్ జవహర్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, పెందుర్తి వెంకటేష్, డీసీసీబీ అధ్యక్షుడు వరుపుల రాజా, తుని మార్కెట్ కమిటీ ఛైర్మన్ యనమల కృష్ణుడు, జిల్లా పార్టీ అధ్యక్షుడు నామన రాంబాబు తదితరులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జవహర్, ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ పనిచేసే ప్రభుత్వానికి ప్రజాదరణ ఉంటుందనటానికి నంద్యాల ఉప ఎన్నికలే నిదర్శనమన్నారు. నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుందని వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచార సభలో సీఎం చంద్రబాబుపై ప్రతిపక్ష నేత నోటికొచ్చినట్లు మాట్లాడటంతో వైకాపాను అక్కడి ప్రజలు తిరస్కరించారన్నారు. ఇది నంద్యాల ప్రజల విజయమన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, ఎస్సీ విభాగం నాయకులు తవిటిక సుగుణకుమార్, నక్కా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



కాకినాడ తెదేపా కార్యాలయంలో చంద్రబాబు, లోకేష్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కార్యకర్తలు

బాలల సృజనకు పదును

▸ డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం ఇగ్నైట్-2017 ▸ 12వ తరగతి లోపు విద్యార్థుల ఆలోచనలకు కార్యరూపం

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: బాలలు తమలోని సృజనాత్మకతను వెలుగులోకి తెచ్చి సమాజానికి ఉపయోగపడే అవిష్కరణలు చేస్తూ ప్రదర్శించేందుకు చక్కని అవకాశం కల్పిస్తోంది డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం ఇగ్నైట్. ఇగ్నైట్ అంటే జ్వలింప చేయడం అని అర్థం. చిన్నారుల్లో దాగి ఉన్న ఆలోచనలను వెలికితీసేందుకు చేసే ప్రయత్నమే ఈ పథకం. కేవలం పాఠ్యాంశాల్లో నుంచి కాకుండా నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు చిన్నారుల సృజనాత్మకతకు రూపం ఈ ఇగ్నైట్ వేదిక.

కలాం జయంతిని పురస్కరించుకుని..

కేంద్ర ప్రభుత్వం పిల్లల సృజనాత్మకత, వినూత్న ఆవిష్కరణల దినోత్సవంగా అక్టోబరు 15న అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని ఈ పోటీలను నిర్వహిస్తోంది. ఇగ్నైట్ పోటీలను డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్, హనీబీ నెట్‌వర్క్, సీబీఎస్సీ తదితర సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం బాలల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు 2008లో ఈ పోటీలను ప్రారంభించారు. అప్పటి నుంచి జాతీయ స్థాయిలో తొమ్మిది పోటీలు జరిగాయి. ఈ కాలంలో 1,54,500 మంది ఆలోచనలకు గాను 201 ఉత్తమ ఆలోచనలకు పురస్కారాలు అందించారు.

బడి బయటి బాలలకూ అవకాశం

ఏ ఇతర పోటీల్లో లేని విధంగా పాఠశాలల్లో చదువుతున్న వారే కాకుండా బడి బయటి బాలలకూ ఈ పోటీల్లో పాల్గొనే అవకాశం ఉండడం విశేషం. దేశంలోని 17 సంవత్సరాల లోపు బాలబాలికలందరికీ ఈ వేదిక అవకాశాలను అందిస్తోంది. కేవలం సైన్సు విద్యార్థులే కాకుండా అందరూ పాల్గొనవచ్చు. సాధారణంగా అందరికీ తెలిసిన అంశాలను పంపినా ఫలితం ఉండదు. వినూత్న ఆలోచలు పంపితే మేలు.



మరిన్ని వివరాలకు..
www.nif.org.in/submitidea
చివరి తేదీ: ఈనెల 31
చివరి తేదీ తరువాత అందిన దరఖాస్తులను డాక్టర్ ఏపీజే అబ్దుల్‌కలాం ఇగ్నైట్-2018 పోటీలకు పరిగణిస్తారు.

ఇవీ మార్గదర్శకాలు...

- నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి తమ మేధస్సుతో ఆవిష్కరణలకు చెందిన వివరాలతో దరఖాస్తు చేసుకోవాలి.
- జన జీవనంలో అనుసరిస్తున్న వినూత్నమైన సాధనాలకు చెందిన వివరాలతోను దరఖాస్తు చేసేందుకు అవకాశం ఉంది.
- ఇప్పటికే ఉన్న యంత్రాలు లేదా ఉత్పత్తి లోపాలను సవరించి, దాని సామర్థ్యాన్ని అధికం చేసే ఆలోచనలు, ఆవిష్కరణలకు చెందిన దరఖాస్తులను పంపవచ్చు.
- ఈ పోటీలకు పంపే ఆలోచనలు, దరఖాస్తులకు పరిమితి లేదు.
- తమ పాఠ్యాంశాల్లోని ప్రయోగాలను పంపకూడదు.

దరఖాస్తు చేయండిలా...

విద్యార్థులు తాము చేసే దరఖాస్తులో వ్యక్తిగత వివరాలు, విద్యార్హత, చరవాణి సంఖ్య తదితర వివరాలను నమోదు చేయాలి. తమ ఆలోచనలు, ఆవిష్కరణలకు చెందిన సమగ్ర సమాచారంతో పాటు విద్యార్థి ధ్రువీకరణ పత్రాన్ని జతచేయాలి. ఈ మెయిల్ ద్వారా ignite@nifindia.org తమ దరఖాస్తులను పంపవచ్చు. తపాలా ద్వారా దరఖాస్తులను పంపే అవకాశాన్ని కల్పించారు.



చర్చాగోష్ఠిలో మాట్లాడుతున్న డాక్టర్ కర్రి రామారెడ్డి

మాతృభాషను సంరక్షించుకోవాలి

తెలుగు భాష-మాధ్యమాల పాత్రపై చర్చాగోష్ఠిలో వక్తలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: భాష ఒకరి నుంచి మరొకరికి అందించే సందేశం సులభంగా అర్థం కావడానికి ఉపకరిస్తుందని ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ కర్రి రామారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం కందుకూరి రాజ్యలక్ష్మి ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో జరిగిన తెలుగు భాష-మాధ్యమాల పాత్ర అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో ఆయన మాట్లాడారు. మాతృభాష ఆయా ప్రాంతాలకు చెందిన ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేదిగా ఉంటుందన్నారు. గ్రాంథిక భాష శాశ్వతంగా ఉండాలని, వ్యవహారిక భాష మనుగడకు అవసరమని తెలిపారు. సీనియర్ న్యాయవాది పోతుకూచి సూర్యనారాయణ మాట్లాడుతూ పత్రికల్లో వచ్చే భాషను బట్టి కొందరు నేర్చుకుంటారని, సరైన పదజాలంతో వార్తలు ఉండడం అవసరమన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డా. పి. వి. బి. సంజీవరావు మాట్లాడుతూ తేట తేట తెనుగు అని చదువుకోవడంతోపాటు భాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు చింతలపాటి శర్మ మాట్లాడుతూ భాషను బతికించేవి పత్రికలేనని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఉమాదేవి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఇంట్లో ఏ భాష మాట్లాడితే అదే పిల్లలకు అలవాటవుతుందని, మాతృభాషను పిల్లలకు చిన్నతనం నుంచి అలవాటు చేయాలన్నారు. సాహితీ గౌతమి నిర్వాహకుడు విజయ్‌కుమార్ మాట్లాడుతూ మాతృభాషపై పట్టు ఉంటే మిగిలినవి సులభంగా నేర్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కృష్ణకుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు భాషాభివృద్ధికి కృషి

రాజానగరం: తెలుగు భాషాభివృద్ధికి నన్నయ విశ్వవిద్యాలయం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతుందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎం. ముత్యాలునాయుడు అన్నారు. మంగళవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భాషాభివృద్ధికి తమ విశ్వవిద్యాలయం ప్రతి ఏటా సదస్సులు నిర్వహించి అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రముఖులతో ఉపన్యాసాలు ఇప్పిస్తోందన్నారు. తెలుగు సాహిత్య సమాలోచనలో భాగంగా పెన్సిల్‌వేనియా విశ్వవిద్యాలయం ఆచార్యుడు ఆర్. వి. ఎస్. సుందరం తెలుగు పరిశోధన, నాడు- నేడు అనే అంశంపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ కార్యశాలకు వచ్చి పలు విషయాలను వివరించారన్నారు. ఇలా అనేక సదస్సులు నిర్వహించామన్నారు. విశ్వవిద్యాలయం తెలుగు విభాగం సహాయ ఆచార్యులు డా॥ తరపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ అంతరించిపోతున్న భాషల జాబితాలో చేరిన తెలుగు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. అధికార భాషా సంఘాన్ని పునరుద్ధరించాలన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు తెలుగు బోధన నిర్బంధంగా అమలు చేయాలన్నారు.

తల్లిదండ్రులు దైవంతో సమానం

కొత్తపేట, న్యూస్‌టుడే: జన్మనిచ్చిన తల్లిదండ్రులు దైవంతో సమానమని తెలంగాణ శాసనసభ స్పీకర్ ఎస్. మధుసూదనాచారి అన్నారు. ఆయన తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, వెంకటనరసయ్యల విగ్రహాలను స్వగ్రామం వరంగల్ జిల్లా పరకాల మండలం నరసక్కపల్లి గ్రామంలో గుడి నిర్మించి ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి విగ్రహాల తయారీ బాధ్యతను కొత్తపేటకు చెందిన రాష్ట్ర ప్రభుత్వ ఆస్థాన శిల్పి వడయార్‌కు అప్పగించారు. ఇందులో భాగంగా విగ్రహాల రూపరేఖలను పరిశీలించేందుకు ఆయన వచ్చి సంతృప్తి వ్యక్తం చేశారు. కొద్దిపాటి మార్పులను సూచించారు.



తల్లిదండ్రుల విగ్రహాలకు నమస్కరిస్తున్న తెలంగాణ శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి

హ్యాండ్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

భానుగుడిసెంటర్: జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంఎస్ఎన్ ఛార్టీసు పాఠశాల ప్రాంగణంలో సోమవారం జరిగిన ఎంపికల్లో జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు సంఘ కార్యదర్శి నరసింహమూర్తి పేర్కొన్నారు. ఎంపికైన జట్టు వచ్చే నెల 2నుంచి కృష్ణాజిల్లాలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

కాకినాడ నగరం

ప్రలోభాలు ఉండని ఎన్నికలు

పలు ప్రాంతాలలో ఓటింగ్ విధానం ఇదే

✤ **దక్షిణ ఆస్ట్రేలియాలో** ఎడిలాయిడ్ నగరంలో ఎన్నికలంటే పోలింగ్ బాక్సులు, ప్రచారాలు ఉండవు. పోస్టల్‌లో ఇంటికి ఉత్తరం వస్తుంది. అందులో ఒక అభ్యర్థికి టిక్ చేసి పంపితే ఓటు వేసినట్లే. ఇక నగరాల అభివృద్ధి విషయంలో పక్కా ప్రణాళికతో ఉంటారు. పట్టణాలు ఎలాంటి అభివృద్ధి పని జరగాలన్నా ఎవరికివారు చందాలు పంపుతారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాల కోసం ప్రజలు ఎదురుచూడరు. ప్రజల చందాలే అక్కడ నిధులు. ఎన్నికల విధానం కోసం అభ్యర్థులు ఇక్కడిలా కోట్లాది రూపాయలు ఖర్చుచేయరు. ఒక్కరూపాయి కూడా దక్షిణాస్ట్రేలియాలో ఖర్చుపెట్టరు. లేకపోయినప్పటికీ అభివృద్ధిలో వారు అవలంబిస్తున్న విధానం మనకు ఆదర్శం.

✤ **కాలిఫోర్నియాలో** ఎన్నికల సమయంలో గ్రామాల్లో ప్రజల సమక్షంలో చర్చావేదిక నిర్వహిస్తారు. అందులో ఓ అభ్యర్థి ఏమేం పనులు చేస్తారో వివరిస్తారు. ఎవరు ఎక్కువ భరోసా ఇస్తారో వారికే పట్టం కడతారు. ఆ అభివృద్ధి పనులు చేసేవరకూ వారిని సమావేశపరుస్తారు. ఇక ఇక్కడ ఓటింగ్ 15 శాతమే జరుగుతుంది. ఎందుకంటే అభివృద్ధి జరగాల్సిన ఆవశ్యకత అతి తక్కువగా ఉంటుంది.

✤ **లండన్‌లో** రవాణా సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్తు నిరంతరం అందుబాటులో ఉంటాయి. ఇక భూగర్భ డ్రైనేజీతో అంటురోగాల వ్యాప్తిగా పూర్తిగా అరికడుతున్నారు. అక్కడ గ్రామాల్లాంటి అభివృద్ధి మనకూ జరిపితే ప్రజల దశే తిరిగిపోతుంది.

✤ **ఇంగ్లండులోని** పట్టణాలు ముందస్తు ప్రణాళికలను చూస్తే మనం చాలా నేర్చుకోవాల్సి ఉంది. గ్రామాల్లో ఏ వీధి చూసినా ఎలాంటి చెత్తా లేకుండా అద్దంలా మెరిసిపోతాయి. ఎవరైనా బయట చెత్త వేస్తే తక్షణమే సీసీ కెమెరాలతో బాధ్యుడ్ని గుర్తించి అపరాధ రుసుము వసూలు చేస్తారు. ఇక ప్రాథమిక విద్యలో కొత్త పద్ధతులు అవలంబిస్తారు. బట్టీ విధానం అక్కడ ఉండదు. ఇలాంటి మార్పు రావాలంటే ప్రతి ఓటరూ అవినీతి మరక అంటని నేతలను ఎన్నుకోవాలి.

✤ **జపాన్‌లోని** నగరాల్లో ప్రజలకు తమకు ఏవేం సౌకర్యాలు కావాలో అంతా కలిసి సమావేశమై చర్చించుకుంటారు. వాటికి వరుస క్రమంలో ప్రాధాన్యత తీసుకొని ఒక్కొక్క పని చేసుకుంటారు. దానికి సంఘ పెద్దలు, ధనికులు ఇచ్చే చందాలే మూలం. కాలుష్యాన్ని కలిగించే వారు ఇక్కడ శిక్షార్హులు. తాగునీరు, విద్యుత్తు, ఆరోగ్యం, విద్య, వైద్యంలో అత్యాధునిక సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయి. ఇలా మన గ్రామాలు కావాలంటే యువ ఓటర్లు సరైన నేతలను ఎన్నుకోవాలి.

✤ **డల్లాస్‌లో** పట్టణాలన్నీ అభివృద్ధి బాటలో నడుస్తున్నాయి. ఇక్కడ పోటీ చేసే వ్యక్తులు చదువుకున్నవారే ఉంటారు.

- న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

పక్కా ఏర్పాట్లు

కాకినాడ నగరం: 17 పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ భవనాల్లో, 10 కేంద్రాలను ప్రైవేటు భవనాల్లోను ఏర్పాటు చేశారు. మిగతా 169 కేంద్రాలను నగరపాలక సంస్థ భవనాల్లో ఏర్పాటు చేశారు. శిక్షణ పొందిన సిబ్బందితో పోలింగు స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారు. పోలింగు నిర్వహణకు 196 ఈవీఎంలు ఉపయోగిస్తారు. వీటితోపాటే మరో 20 ఈవీఎంలను రిజర్వులో ఉంచారు. ఎక్కడైనా అవాంతరం ఎదురైతే పోలింగుకు ఎటువంటి ఇబ్బందిలేకుండా జోనల్ అధికారుల వద్ద మరో 3 ఈవీఎంలను అందనంగా ఉంచారు. నగరంలోని అన్ని పోలింగు కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. పోలింగు కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఈ సెక్షన్ అమలులో ఉంటుంది.

ట్రాఫిక్ ఇబ్బందులు తీరుస్తా



నేను మేయర్ అయితే కాకినాడ నగర ముఖ్య సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతాను. ముఖ్యంగా మెయిన్ రోడ్‌లో ట్రాఫిక్ ఇబ్బందులకు తగు చర్యలు తీసుకుంటాను. సాయంత్రమైతే కనీసం నడిచేందుకు కూడా వీల్లేకుండా మార్గాలు మారుతున్నాయి. ఈ సమస్యపై దృష్టిపెడతాను. చిన్నపాటి వర్షానికి సైతం కొన్నిచోట్ల దారులు మునిగిపోతున్నాయి. ఎక్కడపడితే అక్కడ వర్షపు నీరు నిలిచిపోతోంది. ప్రణాళిక సిద్ధం చేసుకుని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాను.

- శ్రీనివాసు

యువతకు ఉపాధి కల్పిస్తాను

ఓటనేది అయిదేళ్లకోసారి వచ్చేదేకదా వేసేస్తే సరిపోతుందని చాలామంది అనుకుంటారు. కానీ ఓటు అనేది ఒక వజ్రాయుధమని తెలియచెప్పాలి. ఇందుకు యువత ముందుకు రావాలి. నేను మేయర్ అయితే అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటాను. ప్రభుత్వ విద్య పూర్తిస్థాయిలో అందుతుందో లేదో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు అండగా ఉంటాను. ముఖ్యంగా డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరిస్తాను.

- కుమార్

పోలింగ్ కేంద్రానికో ఈవీఎం

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఒక పోలింగ్ కేంద్రంలో ఒకే ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం) మాత్రమే వినియోగించనున్నారు. ఎందుకంటే ఒక ఈవీఎంలో 16 మంది అభ్యర్థులకు సరిపడా గుర్తులు నిక్షిప్తం చేయటానికి అవకాశం ఉంది. 16 మందికి మించి అభ్యర్థులు ఏదైనా డివిజన్‌లో పోటీలో ఉంటే అక్కడ అదనపు ఈవీఎంలు వినియోగిస్తారు. ఈ ఎన్నికల్లో 48 డివిజన్లలో ఎక్కడా 16 మంది అభ్యర్థులకు మించి పోటీలో లేరు.



ఒక్క 32 డివిజన్‌లో మాత్రమే 12 మంది పోటీలో ఉన్నారు. మిగతాచోట్ల అంతకన్నా తక్కువ మంది పోటీలో నిలిచారు. దీంతో ప్రతీ పోలింగ్ కేంద్రంలో నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఒక్కో ఈవీఎంను మాత్రమే వినియోగించనున్నారు.

- న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

కలల రోజు కళ్లముందుకు

బీ-ఫారం పొందడం నుంచి ప్రచారం వరకూ పక్షం రోజులకు పైగా అభ్యర్థులు కంటినిండా కునుకులేకుండా గడిపారు. ఎన్నికల వేళ ఆసన్నమైంది. నేడు పోలింగ్ జరగనుంది. అభ్యర్థులు, ఓటర్లు ఉత్సాహంగా ఎన్నికల కేంద్రాలకు కదలనున్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఓటర్లు ప్రశాంతంగా తమ హక్కు వినియోగించుకునేలా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.



ఎన్నికల బందోబస్తు కోసం వచ్చిన సిబ్బంది


రంగరాయ వైద్య కళాశాల ఆవరణలో బస్సు అందుకునేందుకు వెళుతున్న సిబ్బంది



ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలి

ఓటరు మాట

చరిత్రాత్మకమైన, దేశంలోనే చక్కటి సముద్రతీర ప్రాంతం కాకినాడ నగరాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలి. జాతీయ, అంతర్జాతీయ పరిశోధన సంస్థలను ఏర్పాటు చేయాలి. ఇప్పటికే జాతీయ సంస్థలు కాకినాడలో ఉన్నాయి. చక్కని ప్రణాళికతో వన సంరక్షణ, రహదారులు ఆధునికీకరణ, పారిశుద్ధ్య వ్యవస్థలు మెరుగుపరచాలి. దేశంలోనే అత్యున్నత గ్రీన్ సిటీగా కాకినాడ నగరాన్ని తీర్చిదిద్దాలి. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. మురుగు నీటిని మంచినీటిగా మార్చే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. విద్యార్థులు, ప్రజలకు సైన్సు పట్ల అవగాహన, శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడానికి ఆధునిక సైన్సు విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతుంది. కాకినాడ నగరాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయడానికి కొత్తగా ఏర్పడే నగరపాలక సంస్థ పాలక వర్గం పెద్దపీట వేయాలి.

- కేసరి శ్రీనివాసరావు


పోలింగ్ కేంద్రాలలో ర్యాంపు ఏర్పాటు

వికలాంగులు, వృద్ధులకు ఇబ్బంది లేకుండా..

నగరంలోని పోలింగు కేంద్రాలలో వికలాంగులు, వృద్ధులకు అనువైన ఏర్పాట్లు చేశారు. ఆయా పోలింగు కేంద్రాలలో ఓటు వినియోగించుకునేందుకు వెళ్లే వికలాంగులు (విభిన్న ప్రతిభావంతులు), వృద్ధులకు మెట్లు స్థానే ర్యాంపులను సిద్ధం చేశారు. రెయిలింగు పట్టుకుని లోపలకు వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవటంలో ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు వంటి ఏర్పాట్లు కూడా ఉన్నాయి.



ఈవీఎంలను పరిశీలిస్తున్న సిబ్బంది


రేచర్లపేట నగరపాలక ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో పోలీస్ బందోబస్తు


వెబ్ క్యాస్టింగ్ కెమెరాలను పరిశీలిస్తున్న సిబ్బంది


రంగరాయ వైద్యకళాశాలలో కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సీసీ టీవీలు

చలనచిత్రాలు **తిరుమల** - అర్జున్‌రెడ్డి, **వీర్‌కమల్**- జయజానకి నాయక, **ఆనంద్**- అర్జున్‌రెడ్డి, **అంజని** - ఆనందోబ్రహ్మ, **సంగీత్**- లై, **గీత్**- జెంటిల్‌మెన్(హిందీ), **దేవీస్ర్కీన్ 1**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీస్ర్కీన్ 2**- ఫిదా, **దేవీస్ర్కీన్ 3**- వివేకం, **శ్రీప్రియ**- వివిపి-2, **పద్మప్రియ** - వివేకం, **సిఅండ్‌సి 1**- జయ జానకి నాయక, **సిఅండ్‌సి 2**- ఆనందోబ్రహ్మ, **లక్ష్మి** - వివేకం, **మయూరి** - వివిపి-2, **సత్యగౌరి** - పెర్‌ఫ్యూమ్ గర్ల్.

కాకినాడ నగరం

నిన్నటి రైతు బజారు ధరలు

టమోటా-40, వంకాయలు-24, బెండకాయలు-26, బీరకాయలు-24, దొండకాయలు-26, కాకరకాయలు-16, పచ్చిమిరప-32, 48, క్యాబేజీ-32, క్యారెట్-40, 50, బీట్‌రూట్-26, చిక్కుడు-72, గోరుచిక్కుడు-26, దోసకాయ-14, ఆనపకాయ-15, 12, ఉల్లి-21, 20, బంగాళా దుంపలు-11, 15, అల్లం-60, 50.

మిలియన్ మార్చ్‌కు మద్దతు

బాలాజీ చెరువు(కాకినాడ), న్యూస్‌టుడే: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఏపీ సీపీఎస్ ఉద్యోగ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబరు 1న విజయవాడలో నిర్వహించనున్న మిలియన్ మార్చ్‌కు మద్దతు తెలుపుతున్నట్లు వైద్య ఆరోగ్య ఐక్య ఉద్యోగ సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వి.రమణ, డి.ఎ.రత్నరాజు తెలిపారు. ఈమేరకు సోమవారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ మార్చ్‌లో ఉద్యోగులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పింఛను విధానాన్ని కొనసాగించే వరకు పోరాడతామని వారు తెలిపారు. సెప్టెంబరు 1న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రారంభం కానున్న మిలియన్ మార్చ్‌కు పెద్ద సంఖ్యలో ఉద్యోగులంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మంచి పనులతోనే విజయం: ఎంపీ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం గత మూడేళ్లలో చేసిన మంచి పనులే నంద్యాల ఉప ఎన్నికలో గెలిపించాయని కాకినాడ ఎంపీ తోట నరసింహం అన్నారు. నంద్యాలలో తెదేపా గెలుపొందటంతో సోమవారం స్థానిక సిద్ధార్థ నగర్‌లోని ఆయన గృహంలో విజయోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కేకును కోసి పంచారు. చంద్రబాబు నేతృత్వంలోని తెదేపా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల ఆదరణ చూరగొన్నాయని నరసింహం అన్నారు. దాంతో నంద్యాల ఉప ఎన్నికలో అన్నివర్గాల ప్రజలు తెదేపాను ఆదరించారని ఆయన అన్నారు.



తెదేపా కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కేకు కోస్తున్న ఎంపీ నరసింహం

అభివృద్ధి కార్యక్రమాలే గెలిపించాయి

నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా ఘన విజయం సాధించటం పట్ల ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక డీసీఎంఎస్ కార్యాలయంలో సోమవారం ఆ సంస్థ ఛైర్మన్ కేవీ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. నంద్యాలలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు తెదేపాను గెలిపించాయని ఆయన గుర్తుచేశారు. అక్కడ అన్నివర్గాల ప్రజలు తెదేపాను ఆదరించటంతో అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి సునాయాసంగా విజయం సాధించారని కేవీ సత్యనారాయణరెడ్డి అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం

నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా విజయకేతనం ఎగురవేయటంతో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నాదెళ్ల బ్రహ్మం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కార్యాలయంలో విజయోత్సవాలు జరిపారు. సీఎం చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్ చిత్రాలకు క్షీరాభిషేకం చేశారు. చంద్రబాబు, లోకేష్‌లపై వైకాపా దిష్టి పోయేలా టీఎన్ఎస్ఎఫ్ నాయకులు గుమ్మడికాయ పగులగొట్టారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: నగరంలో ప్రసిద్ధి చెందిన సంగీత సంస్థ శ్రీరామ సమాజం ఆధ్వర్యంలో 123వ గణపతి నవరాత్రి మహోత్సవాలను సూర్యకళామందిరం ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగో రోజు సోమవారం సాయంత్రం 5.30గంటలకు కాకినాడకు చెందిన ఎంఎంఎం.ప్రవీణ్‌కుమార్, సిఎన్.ప్రణీత్‌ల సంగీత కచేరి ఆహూతులను అలరింపజేసింది. రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన జంధ్యాల కృష్ణకుమారిచే వేంకటేశ్వర వైభవం హరికథాగానం ఎంతగానో ఆకట్టుకుంది. వీరికి వి.శ్రీరామచంద్రమూర్తి వయోలిన్‌పై, వి.శ్రీనివాస్ మృదంగంపై సంగీత సహకారం అందజేశారు. వేంకటేశ్వర ఆవిర్భావం, మహిమలను కథాగానం చేశారు. కార్యక్రమంలో ఎల్.శేషుకుమారి, జగన్నాథ సుబ్బారావు, ఇ.వి.కృష్ణమాచార్యులు, మృత్యుంజయరావు, ఆకోండి శ్రీనివాస రాజారావు, వ్యవస్థాపక కార్యదర్శి మునుగంటి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు ఇలా...

సూర్యకళామందిరంలో జరుగుతున్న 123వ గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు హైదరాబాద్‌కు చెందిన ముసలిగంటి రమచే గాత్ర కచేరి జరుగుతుంది. అనంతరం రాత్రి 7.30గంటలకు త్యాగరాజు వయోలిన్‌పై, ఇర్ఫాన్‌ఖాన్ సితారలచే కర్ణాటక, హిందుస్తానీ జుగల్‌బందీ సంగీత కచేరి జరుగుతుందని సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి మునుగంటి వెంకట్రావు తెలియజేశారు.



హరికథాగానం చేస్తున్న జంధ్యాల కృష్ణకుమారి



రామకృష్ణారావుపేటలో ఇలా బొజ్జగణపయ్య



శివుడి ప్రతిరూపంగా గణపతి

కొలువు దీరాడు... కొండంత స్వామి

గాంధీనగర్, న్యూస్‌టుడే: గణపతి నవరాత్రి మహోత్సవాల వేళ నగరంలో గణాధిపతి వివిధ రూపాల్లో కొలువుదీరాడు. నగరంలోని అనేక ప్రాంతాలు, వీధుల్లో గణపతి నవరాత్రి మహోత్సవాలను స్థానిక యువజన కమిటీలు, సంఘాలు, భక్తసమాజాల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను నిలిపి నిత్య పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటుగా భజన సంకీర్తనలను నిర్వహిస్తున్నారు. విద్యుత్ దీపాలంకరణలతో, వైవిధ్యభరితమైన వినాయక ప్రతిమలను నిలిపి గణేష్ నవరాత్రి ఉత్సవాలకు మరింత వన్నె తెస్తున్నారు. ఆయా పందిళ్ల వద్ద భక్తులకు ప్రసాద వితరణ చేస్తున్నారు.

భాష్యంలో తెలుగు భాషా దినోత్సవం

గాంధీనగర్, న్యూస్‌టుడే: శాంతినగర్ భాష్యం పాఠశాలలో సోమవారం తెలుగుభాషా దినోత్సవం సంబరాలు ఘనంగా జరిగాయి. జోనల్ ఇన్‌ఛార్జి వి.గోవిందరాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మన మాతృభాష తెలుగు ఎంతో మధురమైందన్నారు. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ప్రిన్సిపల్ త్రిపుర మాట్లాడుతూ తెలుగు భాషను స్పష్టమైన ఉచ్ఛారణతో బతికించి, గిడుగువారి కృషికి పరమార్థం కల్పించాలన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, ప్రసంగ, పద్యాల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు.

తెగుళ్ల నివారణలో జాగ్రత్తలు తీసుకోండి



ప్రవీణను సత్కరిస్తున్న ఉద్యోగులు

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే: పంటకు చిరు పొట్టదశలో యూరియాతోపాటు పొటాషియం వేయాలని శాస్త్రవేత్త ప్రవీణ రైతులకు సూచనలు ఇచ్చారు. కాకినాడ వ్యవసాయ సంచాలకులు కార్యాలయంలో కాకినాడ, పెదపూడి, సామర్లకోట మండలాలకు చెందిన రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత వాతావారణంలో పొడ తెగులు, దుబ్బుకుళ్లు తెగులు నివారణకు సూచనలు ఇచ్చారు. ఆత్మ పీడీ సుశీల మాట్లాడుతూ రైతులందరూ ఆత్మ నిర్వహించే వ్యవసాయ, అనుబంధశాల కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏరువాక శాస్త్రవేత్తగా 10సంవత్సరాలుగా సేవలందించిన ప్రవీణ పదోన్నతిపై తిరుపతి వ్యవసాయ కళాశాలకు బదిలీ అయినందుకుగాను అధికారులు సత్కరించారు. కార్యక్రమంలో తిమ్మాపురం పశువైద్యాధికారి సురేష్, వ్యవసాయశాఖాధికారులు, ఆత్మ బీటీఎం రూప, ఏఈఓ, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

30న లుమినాన్స్ కార్యక్రమం

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే: ఆదిత్య డిగ్రీ కళాశాలలో మేనేజ్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో లుమినాన్స్-17 కార్యక్రమాన్ని ఈనెల 30న నిర్వహిస్తున్నట్లు డిగ్రీ, పీజీ కళాశాలల కోఆర్డినేటర్ బీఈవీఎల్ నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించి సోమవారం గోడపత్రికను ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే హ్యూమన్ రీసోర్స్, మార్కెటింగ్, ఫైనాన్స్ అంశాల్లో పేపర్ ప్రజంటేషన్, మార్కెటింగ్, మిస్టర్ అండ్ మిస్, జ్యూనిబాస్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తులకు జైలు, జరిమానా

రాజమహేంద్రవరం నేరవార్తలు: మద్యం తాగి వాహనం నడిపిన నలుగురు వ్యక్తులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ ఫస్ట్ స్పెషల్ జేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి గరిమెళ్ల నరసింహారావు తీర్పు చెప్పారు. ఈనెల 26, 27 తేదీల్లో ట్రాఫిక్ డీఎస్పీ వై.రమణారావు ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్లు బాజీలాల్, సూరిబాబు రాజమహేంద్రవరంలోని వివిధ కూడళ్లలో నిర్వహించిన వాహన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన 21 మందిపై కేసు నమోదుచేసి ఫస్ట్ స్పెషల్ జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరిచారు. వారిలో 17 మందికి రూ.2 వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. మద్యం ఎక్కువగా తాగిన గోరక్షణపేటకు చెందిన ఆటోడ్రైవరు యలమర్తి ప్రసాద్, వీరభద్రనగర్‌కు చెందిన ఆటోడ్రైవరు లోలుగు దుర్గాకన్నయ్య, ఆదర్శనగర్‌కు చెందిన కారుడ్రైవరు ఖాజా ఇనయత్ ఆలీషేక్, నల్గొండ జిల్లాకు చెందిన లారీడ్రైవరు మహ్మద్‌జాన్‌మీయాలకు 10 రోజుల జైలు రూ.1,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పుచెప్పారు.

గోదావరిలో పడి వ్యక్తి మృతి

రాజమహేంద్రవరం నేరవార్తలు: మానసిక అనారోగ్యంతో ఉన్న వ్యక్తి ప్రమాదవశాత్తు గోదావరిలో పడి గల్లంతై మృతిచెందిన సంఘటన 2వ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక ఆల్కట్‌గార్డెన్స్ ఆశ్రమం వీధిలో నివశిస్తున్న అప్పారి దుర్గాప్రసాద్ (46) రెండేళ్లక్రితం కిందపడిపోవడంతో మెదడుకు దెబ్బతగిలి మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నాడు. రెండురోజులు క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లిన అతడు ప్రమాదవశాత్తు గోదావరిలో పడి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు 2వ పట్టణ పోలీసులు దర్యాప్తుచేసి గోదావరిలో తేలిన మృతదేహాన్ని గుర్తించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాటినీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగై అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్)– బర్మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగై, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఫూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 °, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 °, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 °, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

ఉదయం: 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: **మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది,** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్) , 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **బిల్లా,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

ఉదయం: 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

మినుములో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు

మినుమును వర్షాకాలం, చలికాలం, వేసవిలోనే కాక రెండు కాలాల మధ్య కూడా సాగు చేస్తున్నారు. చెరకు, పత్తి, పెసర, సోయా, వేరుశనగ, మామిడి, నిమ్మ జాతి పండ్ల తోటల్లో తొలి దశలో అంతర పంటగా మినుమును సాగు చేయడం ద్వారా భూసార పరిరక్షణతోపాటు మంచి దిగుబడి సాధించవచ్చు. మినుములో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలను మండల వ్యవసాయాధికారి షేక్షావలి తెలిపారు.

చీడలు

కాండపు ఈగ: లార్వా దశ పురుగు కాండంలోకి చేరి తినటం వలన మొక్క ఎండిపోతుంది. ఎక్కువగా తొలకరి పంటపై ఆశిస్తుంది. దీని నివారణకు మోనోక్రోటాఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మరుకా మచ్చల పురుగు: ఇది మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలు తయారయ్యేటప్పుడు కాయలను దగ్గరకు చేర్చి గూడుగా కట్టి కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తినటం వలన పంటకు ఎక్కువ నష్టం కల్గిస్తుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లేదా నొవాల్యురాన్ 1 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.



మినుము ఆకుపై లద్దెపురుగు



కాయపై మరుకా మచ్చల పురుగు

తెల్లదోమ: ఈ పురుగులు ఆకుల్లోని రసాన్ని పీలుస్తాయి. అంతేకాక ఎల్లోమొజాయిక్ వైరస్ వ్యాధిని కూడా వ్యాప్తి చేస్తాయి. వీటి నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. మిథైల్ డెమెటాన్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ., లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు: ఈ పురుగులు ఆకుల్లో పచ్చని పదార్థాన్ని గీరి తినటం వలన ఆకులు తెల్లగా కనిపిస్తాయి. ఆకులకు రంధ్రాలు చేసి ఆకులను పూర్తిగాను, పువ్వులను పిందెలను కూడా తింటాయి. ఈ పురుగులు రాత్రిపూట ఎక్కువగా తింటూ, పగలు మొక్కల మొదళ్లలోను, భూమి నెర్రెలలోను చేరుతాయి.

నివారణకు..

★ గుడ్ల సముదాయాలను ఏరివేయాలి.
★ జల్లెడగా మారి పిల్ల పురుగులతో ఉన్న ఆకులను ఏరి కాల్చివేయాలి.
★ ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉధృతిని గమనించాలి.
★ ఎకరాకు ఎన్.పి.వి. 200 ఎల్.ఈ. ద్రావణాన్ని సాయకాలం వేళ పిచికారి చేయాలి.
★ పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు పొలంలో విషపు 'ఎర' ముద్దల్ని వెదజల్లాలి. ఎకరాకు మోనోక్రోటాఫాస్ 500 మి.లీ లేదా క్లోరిఫైరిపాస్ 500 మి.లీ., 5 కిలోలు తవుడు, ఆర కిలో బెల్లం పరిపడ నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి సాయంత్రం సమయంలో వెదజల్లాలి.

తెగుళ్లు..

ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకులపై చిన్న చిన్న గుండ్రని గోధుమ రంగు మచ్చలు ఏర్పడతాయి. అనుకూల వాతావరణ పరిస్థితుల్లో పెద్ద మచ్చలు వలయాకారంగా మారుతాయి. దీంతో ఆకులు ఎండి రాలిపోతాయి. నివారణకు లీటరు నీటికి 2.5 గ్రాములు మాంకోజెబ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు ఆశించిన మొక్కలు వడలి, ఎండిపోతాయి. పంటకు అధిక నష్టం కలుగుతుంది. ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంధ్రం ద్వారా వ్యాపిస్తుంది. కాబట్టి పంటపై మందులు వాడి నివారించడం లాభసాటి కాదు. ఈ తెగులును తట్టుకొనే రకాలను ఎంపిక చేసి సాగుచేయాలి. పంట మార్పిడి చేసుకోవాలి.

పక్షికన్ను తెగులు (ఆంత్రాక్నోస్): ఈ తెగులు సోకిన ఆకులపై లేత పసుపు రంగు అంచులతో కూడిన చిన్నచిన్న గోధుమరంగు మచ్చలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు 3 గ్రాములు కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి చొప్పున కలిపిన ద్రావణాన్ని 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి.

తుప్పు లేదా కుంకుమ తెగులు: పైరు పూత దశలో ఈ తెగులు లక్షణాలు కనిపిస్తాయి. ఆకు ఉపరితలం పైన లేత పసుపు వర్ణం గల గుండ్రని చిన్న మచ్చలు ఉంటాయి. తర్వాత కుంభాకృతితో కూడిన గుండ్రని మచ్చలు కుంకుమ/తుప్పు రంగును పోలి ఉంటాయి. ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ + 1 గ్రా. బైలటాన్ కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. – న్యూస్‌టుడే, హేలహర్వి

నల్ల బెల్లం లారీ పట్టివేత

అశ్వారావుపేట, న్యూస్‌టుడే: సారీ తయారీకి అక్రమంగా నల్ల బెల్లం రవాణా చేస్తున్న మినీ లారీని ఆబ్కారీ అధికారులు పట్టుకున్నారు. ఆబ్కారీ అధికారుల కథనం ప్రకారం.. తూర్పు గోదావరి జిల్లా ఎర్రవరం నుంచి బెల్లం లోడుతో సరిహద్దు మండలం వేలేరుపాడులోని మేడేపల్లికి తరలిస్తున్న బెల్లం లోడు లారీని ఆబ్కారీ అధికారులు అశ్వారావుపేట మండలం బచ్చువారిగూడెం వద్ద పట్టుకున్నారు. బెల్లం లోడు లారీకి ఏవిధమైన అనుమతి పత్రాలు లేకపోవటంతో లారీతో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ లారీలో 2వేల కేజీల బెల్లం, 100 కేజీల ఆలం ఉన్నట్లు గుర్తించారు. లారీలో ఉన్న ముగ్గురు వ్యక్తులలో తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడికి చెందిన పాముల నర్సారావు, తిప్పన సుబ్రహ్మణ్యంను అరెస్టు చేశారు. మరొకరు రేజర్ల బుచ్చిరెడ్డి పరారయ్యారు. అరెస్టు చేసిన నిందితులను సత్తుపల్లి కోర్టుకు రిమాండుకు తరలించారు. దాడిలో ఆబ్కారీ సీఐ ఎం.ఇందుమతి ఆధ్వర్యంలో ఎస్సైలు పి.వెంకటేశ్వరరావు, ఖాదర్‌బాబా, సిబ్బంది తులిస్యా, నాగలక్ష్మి పాల్గొన్నారు.

గాలుల ఉద్ధృతికి కొట్టుకుపోయిన బోటు

ఐఎన్ఎస్‌కళింగ(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: అల్పపీడనం కారణంగా గాలుల ఉద్ధృతికి మంగమారిపేట తీరంలో లంగరేసి ఉంచిన ఓ ఫిషింగ్ బోటు నాలుగు కిలోమీటర్ల దూరంలోని ఐఎన్ఎస్ కళింగ తీరానికి సోమవారం ఉదయం కొట్టుకుపోయింది. కాకినాడ మత్స్యకారులకు చెందిన ఈ బోటు నెలరోజుల క్రితం రుషికొండ తీరంలో బోల్తాపడి నడిసంద్రంలో ఉండడంతో అప్పట్లో మంగమారిపేట మత్స్యకారులు తీసుకువచ్చి ఇక్కడ లంగరేశారు. అప్పట్నుంచి ఈ బోటు దాదాపు సగభాగం నీటిలో మునిగి ఉంది. దీనికి మరమ్మతులు చేసి కాకినాడకు తీసుకెళ్లకపోవడంతో తీరంలోనే లంగరేసి ఉండిపోయింది. ఆది, సోమవారాల్లో వీచిన గాలుల ఉద్ధృతికి బోటు కొట్టుకుపోయి అలల తాకిడికి మరింత దెబ్బతింది. ఈబోటు విలువ రూ.6లక్షల వరకూ ఉంటుందని మత్స్యకారులు చెబుతున్నారు. ఈ బోటును తీసుకెళ్లేందుకు ఎవరూ రాకపోవడంతో ఇంకా కళింగ తీరంలోనే అలలకు కొట్టుకుంటోంది.



కళింగ తీరానికి కొట్టుకొచ్చిన కాకినాడ మత్స్యకారులకు చెందిన ఫిషింగు బోటు

వ్యాధులపై పోరులో ముందడుగు

(మొదటి పేజీ తరువాయి) లక్ష్యంగా నిర్ణయించారు. జిల్లాలో ఇప్పటి వరకు 97 శాతం మేరకు లక్ష్యాన్ని పూర్తి చేశారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో 98 శాతం మేరకు టీకాల కార్యక్రమం పూర్తయింది. జిల్లాలో తొలుత రాజమహేంద్రవరం, కాకినాడ నగపాలక సంస్థలు, ఏడు పురపాలక సంఘాల్లో ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు నగరాల్లో మొత్తం 889 బృందాలను ఏర్పాటు చేసి టీకాలు వేయించారు. గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 1500 బృందాలను ఏర్పాటు చేసి వ్యాక్సినేషన్ నిర్వహిస్తున్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో చిన్నారులకు ఎంఆర్ టీకాలు వేసేందుకు అన్ని శాఖల సహకారంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. సెప్టెంబరు ఎనిమిదో తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. లక్ష్యానికి మించి టీకాలు వేసే పరిస్థితి ఉందని తెలిపారు.

అభివృద్ధే లక్ష్యంగా అంత్యోదయ

(మొదటి పేజీ తరువాయి) మిషన్ అంత్యోదయ సంకల్పం. ఈ పథకం కింద జిల్లాలో 214 గ్రామాలను ఎంపిక చేసిన అధికారులు ఈమేరకు ప్రభుత్వానికి నివేదించారు. ఎంపికైన గ్రామాల్లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మిషన్ అంత్యోదయ పథకాన్ని ముందుకు తీసుకెళ్లి సంపూర్ణ అభివృద్ధిని సాధించాలన్న దిశగా చర్యలు చేపడుతున్నారు. ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకుని విడతల వారీగా ఇతర గ్రామాలను ఎంపిక చేసి అభివృద్ధికి పట్టంకట్టాలని అధికారులు భావిస్తున్నారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలు గ్రామ సభ నిర్వహించడం ద్వారా పేదరికం లేని గ్రామంగా తీర్చిదిద్దుతామని తీర్మానం చేయాలి. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ సూక్ష్మ ప్రణాళికను తయారు చేసి అమలు చేయడంతో పాటు ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలి. మానవ వనరులు, సంస్థలను గుర్తించి మిషన్ అంత్యోదయ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి.

ఎంపిక చేసిన గ్రామాల్లో పేదరిక నిర్మూలన కోసం కుటుంబ, గ్రామ వికాసాలు లక్ష్యంగా పలు పథకాలను అమలు చేయనున్నారు. ఇందుకు వేర్వేరుగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. ప్రతి కుటుంబానికీ నెలకు రూ.10 వేల ఆదాయం వచ్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలతో భరోసా కల్పిస్తారు. గ్రామాల్లో వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా మార్చేందుకు భూసార పరీక్షలు, వర్మీకంపోస్టు యూనిట్లు, ఉద్యాన పంటల సాగు, పశుగ్రాసాల పెంపకం, ఎన్టీఆర్ జలసిరి, సాగునీటి సదుపాయాల కల్పన, భూఅభివృద్ధి కార్యక్రమాలను చేపడతారు. గ్రామాల్లో కూలీలకు మరింత చేయూతనందించి ఆర్థిక ఆసరా కల్పించేందుకు ఉపాధి హామీ పథకంలో పంట కుంటల తవ్వకం, చెరువుల్లో పూడిక తీత, చెక్‌డ్యాంల నిర్మాణాలను చేపట్టనున్నారు. 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయసున్న నిరుద్యోగ యువతకు నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇవ్వడంతో పాటు వివిధ నైపుణ్య సంస్థలు, కార్పొరేట్ సంస్థలు, విశ్వవిద్యాలయాల సహకారంతో స్వయం ఉపాధిని పొందేలా చేస్తారు. కూలీలకు ఉపాధి హామీ పథకంలో 100 నుంచి 150 పని దినాలు కల్పిస్తారు. డ్వాక్రా సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తారు.

గ్రామాల్లో అభివృద్ధికి బాటలు ఇలా..

మిషన్ అంత్యోదయ పథకం కింద గ్రామాల్లో అభివృద్ధికి బాటలు వేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తారు. అన్ని గ్రామాల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాన్ని చేపడతారు. గ్రామాల్లో తాగునీటి సమస్యను తీర్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడుగుంతలను తవ్వి భూగర్భ జలాలను పెంపొందించడం, సంపూర్ణ పారిశుద్ధ్యం కోసం ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు ఏర్పాటు చేసి తద్వారా గ్రామ పంచాయతీలు ఆదాయాన్ని సమకూర్చుకునేలా చర్యలు చేపడతారు. పాఠశాలల్లో వంద శాతం విద్యార్థుల నమోదు.. మౌలిక వసతుల కల్పన , అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తారు. మాతాశిశు మరణాలు సంభవించకుండా పౌష్టికాహారాన్ని అందిస్తారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు, శ్మశానవాటికల్లో మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు నిధుల విడుదలకు మార్గం సుగమం అవుతుంది.

సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి) సాయంత్రానికే 196 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఈవీఎంలతో చేరుకున్నారు. 13 రూట్లను గుర్తించాం. మంగళవారం ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ గుర్తింపు కార్డులను చూపి స్వేచ్ఛగా ఓటు వేయాలి.

✦ **ఈనాడు:** ఎక్కువ మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేలా చేపట్టిన చర్యలేమిటి ?

కలెక్టర్: ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. మహిళా సంఘాలను చైతన్య పరిచాం. వారి ద్వారా అన్ని కుటుంబాల్లో ఓటు హక్కు ఉన్న వారంతా ఓటు వేసేలా అవగాహన కల్పించాం. గత ఎన్నికల కంటే ఈ దఫా పోలింగ్ శాతం పెరగనుంది.

✦ **ఈనాడు:** నగరపాలక సంస్థలో డివిజన్ల పునర్విభజన వల్ల ఓటర్లలో గందరగోళం నెలకొంది. దీన్ని ఎలా అధిగమిస్తారు ?

కలెక్టర్: ప్రస్తుతం 48 డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. అందులో ఎలాంటి సందేహం లేకుండా గతంలో ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించాం. వాటి ప్రకారం కొన్ని మార్పులు, చేర్పులు చేశాం. ఆ తరువాత తుది ప్రచురణ ఇచ్చాక ఈనెల 3వ తేదీన మరో దఫా అభ్యంతరాలు స్వీకరించాం. ప్రజలకు ఆమోదం అయ్యాకే తుది నిర్ణయం తీసుకున్నాం. ఈ విషయంలో గందరగోళానికి తావులేకుండా డివిజన్ల పునర్విభజన ప్రక్రియ జరిగింది.

✦ **ఈనాడు:** కాకినాడ నగరపాలక ఎన్నికల్లో ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు ?

కలెక్టర్: కాకినాడకు 2005లో చివరిగా ఎన్నికలు జరిగాయి. అప్పటి నుంచి ఏడేళ్ల పాటు ఎన్నికలు లేవు. గతంలో ఉన్న విధానాలు ప్రస్తుతం ఇప్పుడు అమలు కావు. ఈవీఎంలు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు ఉంది. 196 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా లైవ్ ఉంటుంది. తొలిసారి 192 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించాం. ఇక భద్రత పరంగా 28 హైపర్ సెన్సిటివ్, 52 సున్నిత ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాట్లు చేశాం. 3,500 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రానికి సగటున 1,200 ఓట్లు ఉన్నాయి. 400 ఈవీఎంలను అందుబాటులో ఉంచాం. వాటితో పాటు రిజర్వ్ చేసినవి ఉన్నాయి. కంట్రోల్ యూనిట్‌ను పరీక్షించాం. రంగరాయ వైద్య కళాశాలలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేశాం.

✦ **ఈనాడు:** కోడ్ ఉల్లంఘన, ప్రలోభాలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా ?

కలెక్టర్: కోడ్ ఉల్లంఘనపై పరిశీలనకు 10 బృందాలు పని చేస్తున్నాయి. సర్వే లెన్స్ టీమ్స్, స్క్వాడ్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 10 ఫిర్యాదులు వచ్చాయి. వాటిపై తక్షణం చర్యలు తీసుకున్నాం. 300 బ్యానర్లు తొలగించాం. లౌడ్ స్పీకర్లు సీజ్ చేశాం. రాజకీయ పార్టీలు సహకరించాలి. ఆదివారం సాయంత్రం నుంచి ప్రచారం ఆగిపోయింది. బెట్టింగ్, అసాంఘిక కార్యక్రమాలపై కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. వాటిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

✦ **ఈనాడు:** ఓట్ల లెక్కింపునకు చేపట్టిన ఏర్పాట్లు ఏమిటి ?

కలెక్టర్: ఓట్లలెక్కింపు రంగరాయ వైద్య కళాశాలలో జరుగుతుంది. ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాం. పోలింగ్ ముగిసిన వెంటనే 13 రూట్ల నుంచి ఈవీఎంలను సురక్షితంగా స్ట్రాంగ్‌రూములకు చేర్చుతాం. సెప్టెంబరు ఒకటో తేదీ ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుంది. 14 టేబుళ్లను ఏర్పాటు చేశాం.



హాయ్ ఫ్రెండ్స్... బాగున్నారా. అంతా ఎదురుచూస్తున్న పోలింగ్ రోజు వచ్చేసింది. ఆఖరి రోజు ఆనందించే మాటలతో... అదరగొట్టే పాటలతో మీతో కాసేపు సరదాగా ముచ్చట్లు పంచుకోవాలని మీ ముందుకు వచ్చేశా మరి.

భలే మంచి రోజు... పసందైన రోజు. .. వసంతాలు పూచే నేటి రోజు... కాకినాడ నగరంలో పక్షం పాటు మోగిన ఎన్నికల ప్రచార మోత ఆగిపోయింది. అంతా నిశ్శబ్ద వాతావరణం. అభ్యర్థులంతా ఎప్పుడు పోలింగ్ మొదలవుతుందా అని ఉత్కంఠతో ఎదురుచూస్తుంటే... తొలి ఓటు ఎప్పుడు వినియోగించుకుంటానా అని మొదటి సారి ఓటు హక్కు పొందిన యువత ఉత్సాహం ఉరకలేస్తోంది.

చల్... చలో... చలో... చలించు దారిలో... ఇదో కొత్త ఛాలెంజ్ ఫేసు చేయారో... ఎన్నికల ప్రచారం పరిసమాప్తి అయ్యింది. పోలింగ్‌కు వేళైంది. గెలుపు దారి కోసం... అభ్యర్థులు చిన్నచిన్న వీధుల్లో సైతం తిరిగారు. ఇప్పుడు ఓటరు వంతు. ఎవర్ని నిలబెడతారో.. మరెవర్ని పడగొడతారో అంతా వారి చేతుల్లోనే ఉంది.

వంద దేవుళ్లే కలిసొచ్చినా అమ్మా నీలాగా చూడలే రమ్మా... కోట్ల సంపదే అందించినా నీవిచ్చే ఓటూ దొరక దమ్మా... అని పాడుకుంటున్నారు మన అభ్యర్థులు. ఈసారి ఎన్నికల్లో 24 సీట్లు మహిళలవే. దీనికితోడు నగరంలో పురుష ఓట్లకన్నా మహిళలవే ఎక్కువ. దీంతో వారిని అమ్మగా పూజించి... ఓటు వేయండని వేడుకున్నారు అభ్యర్థులు. మరి .మహిళామణులు ఏం చేస్తారోనని అందరిలో ఒకటే ఉత్కంఠ.

జటాకటాహ సంభ్రమ భ్రమన్నిలింప నిర్జరీ.. విలోలవీచి వల్లరీ విరాజమాన మూర్ధని... పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయడానికి ప్రధాన నేతలంతా తరలి వచ్చారు.

ముఖ్యనేతలంతా కళ్లముందు కనిపిస్తూ తమ కోసం ప్రచారం నిర్వహించడం అభ్యర్థులకు కొండంత బలం వచ్చింది. బాహుబలి తమ పక్కన నిల్చున్నట్టు అనిపించింది. బాహుబలి శివలింగాన్ని భుజాన్ని మోసుకెళ్లినట్లు... ఓటర్లూ తమ హక్కును బాధ్యతతో నెరవేర్చితే మంచి నాయకులు మనముందుకు వస్తారు.

ఇవండీ విశేషాలు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల వేళ మీతో కొద్దిరోజులు సరదాగా గడిచిపోయింది. ఇతంటితో ఈ ఎన్నికల ఎఫ్ఎం ప్రసారాలు పరిసమాప్తం. మీ నుంచి సెలవు కోరుకుంటూ...

–మీ తోటరాముడు



సంగ్రామానికి సన్నద్ధం..



పోలీస్ శాఖ ముమ్మర భద్రతా ఏర్పాట్లు

నగర పాలక ఎన్నికల నగారా మోగిన తొలి రోజు నుంచే పోలీస్ శాఖ అప్రమత్తమైంది. ఎన్నికల నిర్వహణకు రాష్ట్రస్థాయి అధికారుల సమన్వయంతో రంగం సిద్ధం చేసింది. ట్రాఫిక్ నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత వరకు ప్రణాళికాబద్ధంగా ఎన్నికల నిర్వహణకు కార్యాచరణ రూపొందించింది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పీ విశాల్ గున్ని తెలిపారు.

న్యూస్‌టుడే, కాకినాడ క్రైం

ఎన్నికల నిర్వహణకు 1,181 మంది పోలీస్ సిబ్బందిని నగరంలో వినియోగించనున్నారు. వీరిలో సుమారు 800 మంది ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారే. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన వారు బందోబస్తుకు వచ్చారు. ఎస్పీ నుంచి హోంగార్డు స్థాయివరకు విధుల్లో ఉంటారు.

పర్యవేక్షణ ఇలా...

ఎన్నికల నిర్వహణను ఒక ఎస్పీ, నలుగురు అదనపు ఎస్పీలు, 10 మంది డీఎస్పీ స్థాయి అధికారులు పర్యవేక్షించనున్నారు. ఎన్నికలు నిర్వహించనున్న 48 డివిజన్‌లలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 48 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలలో ఒక ఎస్ఐతో పాటు ఆరుగురు కానిస్టేబుళ్ల సభ్యులుగా ఉంటూ డివిజన్లలో అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా శాంతి భద్రతలను పర్యవేక్షిస్తుంటారు. ఒక్కో పోలింగ్ బూత్‌లో ఇద్దరు పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారు. సమస్యాత్మక కేంద్రాల్లో నలుగురు, అతి సమస్యాత్మక కేంద్రాల్లో అయిదుగురు చొప్పున సిబ్బందిని నియమించారు. డివిజన్‌కు ఒక మొబైల్ పార్టీ వాహనాన్ని ఎప్పటికప్పుడు శాంతి భద్రతల పర్యవేక్షణకు కేటాయించారు. ఈ వాహనంలో కనీసం నలుగురు సిబ్బంది విధులు నిర్వర్తిస్తారు.


ప్రతాప్ నగర్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సిబ్బంది

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలి. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లనూ పూర్తి చేశాం. అదనపు పోలీస్ బలగాలు నగరానికి చేరుకున్నాయి. సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశాం. పోలీస్ ఉన్నతాధికారుల పర్యవేక్షణలో శాంతిభద్రతల పరిరక్షణ కొనసాగుతుంది. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి చేస్తున్నాం. చెక్ పోస్టులు, పికెట్లు ఎక్కడికక్కడ ఏర్పాటయ్యాయి. ప్రత్యేక స్ట్రింగ్ ఫోర్సు బలగాల పాత్ర కీలకం. అల్లర్లు, ఘర్షణలకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరిస్తాం. ఇతర శాఖల సమన్వయంతో ఎన్నికల నిర్వహణకు సన్నద్ధమయ్యాం.

–విశాల్ గున్ని, జిల్లా ఎస్పీ

శాంతిభద్రతల పర్యవేక్షణకు..

జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని ఆధ్వర్యంలో అదనపు ఎస్పీ ఏఆర్ దామోదర్ భద్రత చర్యలు చేపడుతున్నారు. ఎన్నికల బందోబస్తును కాకినాడ నగర ఇన్‌ఛార్జి డీఎస్పీ వెంకటేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికల నియమావళి అనుసరించి వాహనాలకు పోలింగ్ కేంద్రాలకు కనీసం 100 మీటర్ల దూరంలో నిలిపివేయవలసి ఉన్న నేపథ్యంలో అందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు. 48 డివిజన్ల పరిధిలోని 6 పోలీస్ స్టేషన్లలో డీఎస్పీ పర్యవేక్షణలో ప్రత్యేక స్ట్రింగ్ ఫోర్సు బృందాలను నియమించారు. ఇవి కాక ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో మరో ఆరు సాధారణ స్ట్రింగ్ ఫోర్సు బృందాలు ఎన్నికల భద్రతను పర్యవేక్షించనున్నాయి.

12 చెక్ పోస్టులు

నగరవ్యాప్తంగా పోలీసులు 12 చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. . ఒక్కో చెక్ పోస్టు వద్ద ఇద్దరు ఎస్ఐలు, నలుగురు ఏఎస్ఐలు లేదా హెడ్‌కానిస్టేబుళ్లు, నలుగురు కానిస్టేబుళ్లు, నలుగురు హోమ్‌గార్డులు చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలు చేపడతారు. 48 డివిజన్ల పరిధుల్లో 10 పికెట్లను పోలీసులు ఏర్పాటు చేశారు. ఒక్కో పికెట్ వద్ద 2 హెడ్ కానిస్టేబుళ్లు లేదా ఏఎస్ఐ, 4 కానిస్టేబుళ్లు, 4 హోమ్‌గార్డులు విధులు నిర్వర్తించనున్నారు.

మంచి పాలన అందించే వారు అవసరం



కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో మంచి పాలన అందించే నేతలను ఎన్నుకోవాలి. స్థానిక సమస్యలను గుర్తించి, పరిష్కరించే వారిని పాలక మండలికి పంపాలి. అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారిని ఎన్నుకోవాలి. ఓటు చాలా విలువైనది, దీనిని సక్రమంగా వినియోగించాలి. ఓటున్న ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలి. దీనికి అవసరమైన ఏర్పాట్లు చేశాం. దివ్యాంగులు, వృద్ధులు ఓటు వేయటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఫొటో ఓటరు స్లిప్పులు అందజేశాం. వీటిని తీసుకుని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెళ్లాలి. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించాలి.

–అలీంబాషా, సహాయ ఎన్నికల అధారిటీ

ప్రలోభాలకు లోనుకావద్దు



ఓటును నోటకు అమ్ముకోవద్దు. ప్రలోభాలకు గురి కావద్దు. ఓటు ఎంతో పవిత్రమైనది. ఓటుకు నగదు ఇస్తే సమాచారం అందించండి. నగదు, బహుమతులు ఇస్తే తిరస్కరించండి. ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకం కలిగేలా ఓటర్లు వ్యవహరించాలి. మంచి నేతలను ఎన్నుకునేలా తీర్పు ఇవ్వాలి. స్వేచ్ఛగా ఓటు వేయాలి. మీకు ఇష్టం వచ్చిన వారికే ఓటు వేయండి, ఎటువంటి ప్రలోభాలకు తావు ఇవ్వకండి.

–సీతామహాలక్ష్మి, మోడల్‌కోడ్ నోడల్ అధికారిణి

భళి... భళి..భళీరా... భళీ
ఈ రోజు నీదేనోయ్....

భళి... భళి...భళీరా భళి... సాహోరే బాహుబలి... జయ హారతి నీకే పట్టాలి... భువనాలన్నీ జై కొట్టాలి... గగనాలే ఛత్రం పట్టాలి... ఈ పాట వింటే మాహిష్మతి సామ్రాజ్యం... దాన్ని కంటికి రెప్పలా కాపాడే బాహుబలి... కళ్లముందు కదలాడుతోంది కదండీ. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలు నేడు... ఓటరే ఈ రోజు మహారాజు.. వేసే ఒక్కో ఓటు అయిదేళ్ల పాలనకు నాంది. నగరాన్ని మాహిష్మతి అనుకోవాలి... ఒక్కొక్కరూ ఒక్కో బాహుబలిగా ముందుకు సాగి. .. ఓటు వేసి కాకినాడకు మంచి పాలకులను ఎన్నుకోవాలి. నంద్యాల ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద పోటెత్తిన ఓటర్లను ఒక్కసారి తలచుకోవాలి. ఓటున్న మారాజులంతా పెద్ద సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొంటే.. . మంచి నేతలను ఎన్నుకునే అవకాశం ఉంటుంది.

యువత... మీ భాగస్వామ్యంతోనే భవిత

కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో యువత ఓట్లు కూడా కీలకం కానున్నాయి. 18-35 ఏళ్ల మధ్య వయసున్నవారు 25 శాతం మంది వరకూ ఓటర్లున్నారు. వీరిలో కొత్తగా ఓటు హక్కు పొందినవారు ఒక శాతం. వీరు తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటు ఎంత విలువైనదో తెలుసుకోవాలి. ఓటున్నా కొందరు యువత, ఉద్యోగులు, వ్యాపారులు ఇలా పలు వర్గాలు ఎన్నికల్లో ఆ హక్కు వినియోగించుకోవడం లేదు. ఈసారి ఆ పరిస్థితి లేకుండా అంతా ఓటేద్దాం. నగర భవితను నిర్దేశిద్దాం.

ఎన్నికలు జరిగే డివిజన్లు	48
మొత్తం ఓటర్లు	2,29,373
మహిళా ఓటర్లు	1,16,329
పురుష ఓటర్లు	1,12,958
ఇతరులు	86
పోలింగ్ కేంద్రాలు	196
చెక్‌పోస్టులు : 12 పికెట్లు	37
అత్యంత సమస్యాత్మక ప్రాంతాలు	28
సమస్యాత్మక ప్రాంతాలు	52
పోటీలో ఉన్న అభ్యర్థులు	241
ప్రిసైడింగ్ అధికారులు	196
సహాయ ప్రిసైడింగ్ అధికారులు	196
అత్యధిక ఓటర్లున్న డివిజన్	49
అతి తక్కువ ఓటర్లున్న డివిజన్	36

అంకెల్లో ఎన్నికలు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ఓటరు మారాజు... పోలింగ్ ఈ రోజు

వీధి దీపాలు సక్రమంగా వెలగాలి... పారిశుధ్యం సమస్య ఉండకూడదు... రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండాలి... తాగునీరు 24 గంటలూ అందుబాటులో ఉండాలి... నగరవాసులు ఇంతకుమించి ఏం కోరుకుంటారు. కనీస సదుపాయాలు కావాలని భావిస్తారు. ఏడేళ్లుగా లేని పాలక వర్గం వస్తే ఇవన్నీ చక్క దిద్దుతుంది. సమస్యలు తీరి.. . సౌకర్యాలు రావాలంటే మంగళవారం జరిగే ఎన్నికల్లో ఓటర్లు తమ హక్కును వినియోగించుకోవాలి. అయిదేళ్లకు ఒకసారి వచ్చే అవకాశం. కారణాలు ఏమైనా ఈసారి పన్నెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆ అవకాశం వచ్చింది. ఎన్నికల్లో ఆలోచించి ఓటేయకపోయినా... అసలు ఓటు హక్కే వినియోగించుకోపోయినా... మరో అయిదేళ్లు ఎంత నిట్టూర్చినా ఫలితం ఉండదు. అందులోనూ స్థానిక సంస్థల ఎన్నికలకు మరీ కీలకం. ఎందుకంటే... మనం ఓటేసి గెలిపించే వ్యక్తి నిత్యం మనకు సమీపంలోనే అందుబాటులో ఉంటాడు. సమస్యల పరిష్కారంపై ప్రశ్నించే అవకాశం ఉంటుంది. పోటీలో ఉన్న మంచి వ్యక్తిని మనం ఎన్నుకుంటే మన ప్రాంతం బాగుపడుతుంది.


పోలింగ్ కేంద్రాలకు తరలివెళుతున్న ఎన్నికల సిబ్బంది

నంద్యాలే నాంది కావాలి

ఇటీవల జరిగిన నంద్యాల ఉప ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 79.20 శాతం మంది ఓటేశారు. ఇది మంచి పరిణామం. సోమవారం ఉప ఎన్నికల ఫలితాలు కూడా వెలువడ్డాయి. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో కూడా ఓటర్లు తమ బాధ్యతను గుర్తెరిగి పోలింగ్‌లో పాల్గొనాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎక్కువ మంది నిర్ణయం మేలు చేస్తుంది. ఓటు అనే వజ్రాయుధాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తే ఫలితం ఉంటుంది. నంద్యాల కన్నా ఎక్కువ శాతం ప్రజలు కాకినాడలో ఓటు వేశారు... ఓటు కోసం బారులు దీరారు అనే మాట రాష్ట్రవ్యాప్తంగా మారుమోగాలి.

గత అంకెలను చెరిపేయాలి

కాకినాడ నగరపాలక సంస్థకు సంబంధించి 2005 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో 67 శాతం మాత్రమే పోలింగ్ నమోదయ్యింది. అప్పుడు 50 డివిజన్లకు ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు 48 డివిజన్లకు ఎన్నికలు జరుగుతున్నాయి. కాకినాడ మున్సిపాల్టీగా ఉన్నప్పుడు 2000లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం పోలింగ్ నమోదయ్యింది. నగరపాలక సంస్థగా రూపాంతరం చెందిన తరువాత 2005లో జరిగిన ఎన్నికల్లో మాత్రం పోలింగ్ శాతం తగ్గింది. దీనిని పెంచాల్సిన అవసరం ఉంది. కనీసం 80 శాతానికి పైగా పోలింగ్ జరిగితే ప్రజాస్వామ్య విలువలను కాపాడినవారు అవుతారు.

తరుణీ... ఇదే తరుణం

ఈసారి మహిళా ఓట్లు కీలకం కానున్నాయి. మొత్తం 48 డివిజన్లకు గానూ 75 శాతం డివిజన్లలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మంగళవారం ఎన్నికల జరిగే 48 డివిజన్లలో మొత్తం 1,16,329 మంది మహిళా ఓటర్లున్నారు. వీరి ఓట్లు కీలకం కానున్నాయి. వీరంతా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. నంద్యాల ఉప ఎన్నికల్లో కూడా మహిళలు అధికశాతం ఓటింగ్‌లో పాల్గొన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో తొలిసారిగా 50 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. 48 డివిజన్లలో 24 మహిళలకు కేటాయించారు.

సెలవు సద్వినియోగం చేసుకుందాం

ఎన్నికల పోలింగ్ కారణంగా మంగళవారం కాకినాడ నగర పాలక సంస్థ పరిధి కార్యాలయాలు, వివిధ సంస్థలకు సెలవు ప్రకటించారు. సెలవు సొంత అవసరాలకు కాదనే విషయాన్ని గుర్తిద్దాం. ఇంట్లో కూర్చొని ఖాళీగా గడిపేయకుండా పోలింగ్ కేంద్రం వరకూ వెళ్లి ఓటు వేసి వద్దాం.



హోరెత్తిన సామాజిక మాధ్యమం

కాకినాడ నగరంలో ఎన్నికల ప్రచారం ఆదివారం సాయంత్రానికే ముగిసినా.. సామాజిక మాధ్యమాల్లో మాత్రం హోరెత్తిపోతోంది. రెండు ప్రధాన పార్టీలు సోమవారం ఉదయం నుంచే తమ బలాలను తెలియజేస్తూ, ప్రత్యర్థి పార్టీల లోపాలను ఎత్తి చూపుతూ విస్తృతంగా ప్రచారం చేయడం ప్రారంభించాయి. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు వెలువడడంతో తెదేపా మరింత దూకుడు పెంచుతూ పోయింది. నెటిజన్లు సైతం నంద్యాల ఓట్ల లెక్కింపును పరిశీలిస్తూనే కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలపై తమ దైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. కొన్ని సామాజిక బ్లాగుల్లో నంద్యాల సరే.. కాకినాడ ఎవరిదన్న కోణంలో ఎవరికి అనుకూలంగా వారు సమీక్షలు రాశారు. సామాజిక వర్గాలకు సంబంధించి వ్యూహాలు, పార్టీల విజయావకాశాలపై పలు సర్వేలు సైతం ఫేస్‌బుక్‌లో దర్శనమిస్తున్నాయి. మరోవైపు ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాన్ని సైతం పలువురు చేపట్టారు. తాయిలాలకు తలొగ్గకుండా, ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

–ఈనాడు, రాజమహేంద్రవరం


అంతా రహస్యం: ఈవీఎం చుట్టూ అడ్డుతెర


సాంకేతిక సాయం
కేంద్రాల్లో అంతర్జాలం ఏర్పాటు


ఈ భారం ప్రజా తీర్పు కోసం...
ఈవీఎంను మోసుకెళుతున్న ఎన్నికల సిబ్బంది


పదండి వెళ్దాం పోలింగ్ కేంద్రానికి...
రూట్ బస్సుల్లో తరలివెళ్తున్న పోలింగ్ సిబ్బంది

21 రకాల గుర్తింపు కార్డులతో ఓటు హక్కు వినియోగం

ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు విధిగా ఏదోఒక గుర్తింపు కార్డును చూపాల్సి ఉంటుంది. ఇందుకు 21 రకాల గుర్తింపు కార్డులను రాష్ట్ర ఎన్నికల సంఘం సూచించింది. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, పాస్‌పోర్ట్, పాన్‌కార్డు తదితర ప్రభుత్వం జారీచేసిన ఏదైనా గుర్తింపు కార్డును చూపి తమ ఓటు హక్కును ఓటర్లు వినియోగించుకోవచ్చు.

–న్యూస్‌టుడే, కాకినాడ నగరం


ఇప్పటికంతా ప్రశాంతం
ఏర్పాట్లపై నగర పాలక సంస్థ కమిషనర్ అలీంబాషాతో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా


ఈవీఎంను ఇలా చూడాలి: పోలింగ్ యంత్రాలను సరిచూసుకుంటున్న సిబ్బంది


జేఎన్‌టీయూకే ఆడిటోరియంలో వెబ్ కెమెరాలు ఆపరేట్ చేసే శిక్షణలో విద్యార్థులు

విధుల్లో విద్యార్థులు


వెబ్ కెమెరా పరికరాలను తీసుకువెళుతున్న విద్యార్థినులు

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!



సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... ఆమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం.. కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...
బిట్టు: ఎందుకు?
కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...
బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.
కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?
రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!


- **బి. రామారావు,** నిజామాబాద్

ఎవరు భిన్నం?


a



b



c



జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం

– భర్తృహరి

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క ☐
2. Dream క ☐
3. Elephant క ☐
4. Eye క ☐
5. Frog క ☐
6. Stick క ☐
7. Story క ☐
8. Pen క ☐

- **కె.గోపాల పిళ్లై,** సంతపేట

చిలిపి ప్రశ్న

విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

– గుడ్ల అన్నాజీరావు, పొందూరు

పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: ఒకే ఒకటి: 1. కవి 2. కల 3. కరి 4. కన్ను 5. కప్ప 6. కర్ర 7. కథ 8. కలం
చిలిపిప్రశ్న: నోటితోనే! ఎవరుభిన్నం: a


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?


- **షేక్ బికారి,** హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరోటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- **ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు,** హైదరాబాద్



సమస్యాత్మకంపై అప్రమత్తం



న్యూస్‌టుడే, కాకినాడ క్రైం

కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. వివిధ శాఖల సమన్వయంతో ఎన్నికల ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఎన్నికలకు మున్సిపల్, రెవెన్యూతో పాటు పోలీస్ శాఖ పాత్ర కీలకం కానుంది. శాంతిభద్రతలను పరిరక్షిస్తూ రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నామని జిల్లా ఎస్పీ విశాల్ గున్ని ప్రకటించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు తావులేకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఎన్నికల వేళ శాంతిభద్రతల అదుపునకు ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేయడమే కాక నగరవ్యాప్తంగా తగిన నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు.

నగరంలో గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల నిర్వహణకు 1,181 మంది సిబ్బందిని సిద్ధం చేశారు. నిశిత పరిశీలన అనంతరం తొలుత 19గా గుర్తించిన సమస్యాత్మక ప్రాంతాలను 7 అతి సమస్యాత్మక, 17 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా విభజించారు. సాధారణ పోలింగ్ కేంద్రాల కంటే గుర్తించిన సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో కనీసం నలుగురు సిబ్బంది అధికంగా ఉంటారు.

అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు....

అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఏడు ఉండగా వాటిలో 27 బూత్‌లు ఉన్నాయి. ఈ కేంద్రాలన్నీ ఒకటి, రెండు, మూడో పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో ఉన్నాయి.

క్ర. సంఖ్య	పోలింగ్ కేంద్రం	ప్రాంతం	డివిజన్	బూత్‌ల సంఖ్య	స్టేషన్ పరిధి
1.	డా.బిఆర్ అంబేడ్కర్ మున్సిపల్ హైస్కూల్	రేచర్లపేట	6	5	2వ పట్టణ పోలీస్ స్టేషన్
2.	గరల్స్ హైస్కూల్	జగన్నాథపురం	17	4	1వ పట్టణ పోలీస్ స్టేషన్
3.	కేవీన్ ఆచారీ ప్రైమరీ స్కూల్	తూరంగి పేట	18	3	1వ పట్టణ పోలీస్ స్టేషన్
4.	జీఎమ్‌సి బాలయోగి మున్సిపల్ హైస్కూల్	జగన్నాథపురం	24	4	1వ పట్టణ పోలీస్ స్టేషన్
5.	బాయ్స్ హైస్కూల్	పరదేశమ్మ పేట	26	4	1వ పట్టణ పోలీస్ స్టేషన్
6.	ఎస్ఎస్ఆర్‌కే ఎలిమెంటరీ స్కూల్	తిలక్ వీధి	27	5	3వ పట్టణ పోలీస్ స్టేషన్
7.	శ్రీ వెంకటేశ్వర స్పెషల్ ఎలిమెంటరీ స్కూల్	రాగంపేట	31	3	3వ పట్టణ పోలీస్ స్టేషన్

మొత్తం 17 పోలింగ్ కేంద్రాలు

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 17 ఉండగా వాటిలో 52 పోలింగ్ బూత్‌లున్నాయి. ఈ కేంద్రాలు ఒకటో పట్టణ, రెండో పట్టణ, పోర్టు, ఇంద్రపాలెం, సర్పవరం పోలీస్ స్టేషన్ల పరిధుల్లో ఉన్నాయి.

నేర చరిత్ర ఆధారంగా ఎంపిక

ఎన్నికల్లో సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాలను గుర్తించేందుకు ప్రత్యేక నేపథ్యం ఉంటుంది. పలు ప్రమాణాల ఆధారంగా ఆయా ప్రాంతాలను గుర్తిస్తారు. వాటిలో ప్రధానమైనది... ఎన్నిక జరిగే పోలింగ్ కేంద్రం ఉండే ప్రాంతంలో గత కొంత కాలంగా నమోదైన కేసులు, అక్కడ జరిగిన అల్లర్లు, ఘర్షణల నేపథ్యం. రెండో అంశం... పోటీ చేస్తున్న అభ్యర్థిపై ఉన్న కేసులు, అంతకు ముందు అభ్యర్థి నేరచరిత్ర. గతంలో ఎన్నికలు నిర్వహించినపుడు, ఓట్ల లెక్కింపు జరిగినప్పుడు చోటు చేసుకున్న అల్లర్లు మరో అంశం. కుల, మత విద్వేషాలు చెలరేగే ఆస్కారం ఉన్న ప్రాంతాలతో పాటు ఆధిపత్య పోరు నడిచే ప్రాంతాలనూ సమస్యాత్మక ప్రాంతాల జాబితాలో చేర్చుతారు. ఎక్కువగా సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఉన్నాయి. ఉన్న 24 పోలింగ్ కేంద్రాలలో 11 ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోనివే.



తనిఖీ నిర్వహించి సూచనలు ఇస్తున్న ఎస్పీ విశాల్ గున్ని

పోలింగ్ కేంద్రాల తనిఖీ

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: ఎన్నికల నేపథ్యంలో నగరంలోని సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో జిల్లా ఎస్పీ విశాల్‌గున్ని సోమవారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. తొలుత స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన ఆయన ఆర్ఎంసీ కళాశాల, గొడారిగుంట, సూర్యనారాయణపురం, సాంబమూర్తి నగర్‌తోపాటు పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సిబ్బంది సంఖ్య, వారికి కేటాయించిన విధులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలలో ఎస్పీ వెంట పోలీస్ ఉన్నతాధికారులున్నారు.

మద్యం అమ్మకాలపై నిఘా

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో మద్యం నియంత్రణకు అబ్కారీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో ముందుగానే మద్యం అమ్మకాలు, కొనుగోళ్లపై నియంత్రణ విధించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు శాఖ తరపున తగిన చర్యలు చేపడుతున్నామని శాఖ డీసీ అరుణారావుతో పాటు పర్యవేక్షణాధికారి రామచంద్రరావు తెలిపారు. శాఖ ఆదేశాలను అనుసరించి నగరవ్యాప్తంగా 53 మద్యం దుకాణాలు, 15 బార్లు, 2 మిలటరీ క్యాంటీన్లు, 3 క్లబ్‌లు, 19 కల్లు దుకాణాలు మూతపడ్డాయి. మంగళవారం సాయంత్రం 5 గంటల అనంతరం తిరిగి దుకాణాలు తెరుచుకోనున్నాయి. తిరిగి ఓట్ల లెక్కింపు నాడు ఉదయం 8 గంటల నుంచి దుకాణాల మూసివేతకు ఆదేశాలు జారీచేస్తారు. నగర వ్యాప్తంగా మద్యం అక్రమ అమ్మకాలపై ప్రత్యేక బృందాల నిఘా కొనసాగుతోంది. 10 మంది సభ్యులతో కూడిన ఏసీ ఎన్‌ఫోర్సుమెంటు బృందంతో పాటు అబ్కారీ శాఖ పర్యవేక్షణాధికారి ఆధ్వర్యంలో మరో 10 మంది సభ్యుల బృందం నగరంలో సంచరిస్తున్నాయి. ఇతర నగరాలు, గ్రామాల నుంచి నగరంలోనికి మద్యాన్ని అక్రమంగా తరలించనీయకుండా అబ్కారీ శాఖ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అందుకు నగర ప్రవేశ ప్రాంతాలైన అయిదు చోట్ల మొబైల్ చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఈ శాఖ ఆధ్వర్యంలో 11 గొలుసు దుకాణాలను గుర్తించిన అధికారులు వాటిని మూసివేశారు. నిర్వాహకులైన 11 మంది వ్యక్తుల్ని అరెస్టు చేసి, వారి వద్దనుంచి 32.5 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.. నిబంధనలు అతిక్రమించిన దుకాణాలపై 7 కేసులు నమోదు చేసి ఒక్కో దుకాణానికి రూ.5 వేలు చొప్పున జరిమానా విధించారు. ఇవి కాక సాంకేతిక అతిక్రమణ కింద 4 కేసులు నమోదయ్యాయి. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు చేపడతామని అబ్కారీ శాఖ డీసీ బి.అరుణారావు తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు

కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా వెల్లడించారు. సోమవారం రంగరాయ వైద్య కళాశాల సెనెట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎన్నికల ఏర్పాట్లను వివరించారు. మంగళవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ పోలింగ్ నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. 48 డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నామని, దీని కోసం 196 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,170 మందికిపైగా ఓటర్లు ఉండేలా జాబితాలు తయారు చేసినట్లు తెలిపారు. మొత్తం పోలింగ్ కేంద్రాల్లో అత్యధికంగా 1,354 మంది ఓటర్లు ఒక పోలింగ్ కేంద్రంలో ఉన్నారని, అత్యల్పంగా 746 మంది ఉన్నారని తెలిపారు. 169 మున్సిపల్ భవనాలు, 17 ప్రభుత్వ భవనాలు, 10 ప్రైవేటు సంస్థల భవనాల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 1,400 మంది పోలింగ్ అధికారులు, సిబ్బందిని వినియోగిస్తున్నట్లు చెప్పారు. మూడు వేల మందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం సాయంత్రానికి అన్ని పోలింగ్ కేంద్రాలకు అధికారులు, సిబ్బంది, ఇతర పోలింగ్ సామాగ్రి తరలించినట్లు చెప్పారు. ఏడుగురు జోనల్ అధికారులు, 13 రూట్ ఆఫీసర్లను నియమించి ఎన్నికలు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పోలింగ్‌ను ప్రత్యక్ష వీక్షణం ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నియంత్రిచటానికి బృందాలు పని చేస్తున్నాయని తెలిపారు. 398 ఈవీఎంలను సిద్ధం చేశామని, వీటిలో 196 వినియోగిస్తామని చెప్పారు. ఎక్కడైనా ఈవీఎంలు మొరాయిస్తే వాటికి ప్రత్యామ్నాయంగా కేటాయించిన ఈవీఎంలను వినియోగిస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అలీంబాషా పాల్గొన్నారు.



పోలింగ్ సామగ్రి పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్



ఇక మీట నొక్కడమే: కాకినాడ 1వ డివిజన్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో పోలింగ్‌కు ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది



జాబితాలో పేరుందా: 50వ డివిజన్‌లో ఓటరు స్లిప్‌ల కోసం సోమవారం సమీపంలోని కేంద్రానికి వచ్చిన స్థానికులు



పసిగట్టేస్తారు: రంగరాయ వైద్యకళాశాలలో జరిగిన శిక్షణ కార్యక్రమానికి హాజరైన సూక్ష్మపరిశీలకులు

ప్రైవేటు విద్యా సంస్థ నిర్వాకం

- పరీక్షలు రాసేందుకు అర్హత కోల్పోయిన 151 మంది విద్యార్థులు
- రూ.5000 చొప్పున వసూలు చేసి సకాలంలో చెల్లించని వైనం



తాము చెల్లించిన ఫీజు రసీదు చూపుతున్న విద్యార్థిని

మండపేట, న్యూస్‌టుడే: దూరవిద్య ద్వారా విద్యార్థులతో డిగ్రీ పరీక్షలు రాయించే ఓ ప్రైవేటు విద్యా సంస్థ కో-ఆర్డినేటర్ నిర్వాకం కారణంగా హాల్ టికెట్లు అందక 151 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అర్హత కోల్పోయారు. సోమవారం ఉదయం పరీక్షా కేంద్రమైన మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఆందోళనకు దిగారు. ద్రాక్షారామలోని ప్రతిభ జూనియర్, డిగ్రీ కళాశాల ద్వారా శ్రీవెంకటేశ్వరా యూనివర్సిటీ నిర్వహించే డిగ్రీ, పీజీ పరీక్షలు రాసేందుకు వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఫీజులు చెల్లించారు. సోమవారం నుంచి పరీక్షలు ప్రారంభం కావడంతో వీరందరికి హాలు టికెట్లు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడు కాలేదు. అయినప్పటికీ ఆ సంస్థ కో-ఆర్డినేటర్ పి.సాంబశివరావు సూచనపై పరీక్షలు రాసేందుకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సోమవారం ఉదయం చేరుకున్నారు. హాల్ టికెట్లు లేనిదే పరీక్షలు రాసేందుకు అనుమతించలేమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.నారాయణరావు తేల్చి చెప్పారు. తామంతా ఫీజులు చెల్లించామని చలానాలు ఆన్‌లైను చేయించామని హాల్ టికెట్లు మాత్రం డౌన్‌లోడ్ కాలేదని పరీక్షలకు అనుమతించాలంటూ ఆందోళనకు దిగారు. ఎస్వీ యూనివర్శిటీ డైరెక్టరుతో ఫోనులో సంప్రదించి వెంటనే మెయిల్ ద్వారా అనునతి పత్రం తెప్పిస్తే పరీక్షలు రాసేందుకు అనుమతిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీంతో ద్రాక్షారామకు చెందిన కో-ఆర్డినేటర్ పి.సాంబశివరావును పరీక్షా కేంద్రం వద్దకు పిలిపించగా ఆయన వచ్చి ఆన్‌లైన్ చేసిన రసీదులు వైస్ ప్రిన్సిపల్‌కు చూపించారు. అనంతరం ఫోనులో ఎస్వీ యూనివర్సిటీ డైరెక్టర్‌తో సంప్రదింపులు జరిపారు. గడువు అయిదో తేదీ అయితే 8వ తేదీన ఫీజు చెల్లించడం వల్ల హాల్ టికెట్లు జనరేట్ కాలేదని ఇందులో తాము చేసేది ఏమీ లేదని యూనివర్శిటీ డైరెక్టర్ తేల్చి చెప్పడంతో తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కో-ఆర్డినేటర్ సాంబశివరావుపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక సంవత్సరం సమయం వృథా అయినందుకు విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో కొంత మంది పదోన్నతి కోసం పరీక్షలు రాస్తుండగా, కొంత మంది విద్యార్హత కోసం డిగ్రీ, పీజీ పరీక్షలు రాస్తున్నారు. సాంబశివరావు హామీతో ఎట్టకేలకు విద్యార్థులు అంగీకరించి ఆందోళన విరమించారు.



కో-ఆర్డినేటర్ సాంబశివరావు(మధ్యలోని వ్యక్తి)తో విద్యార్థుల వాగ్వాదం

లంచం తీసుకున్న ఉద్యోగికి రెండేళ్ల జైలు

రాజమహేంద్రవరం నేరవార్తలు: లంచం తీసుకున్న కార్మిక శాఖ ఉద్యోగికి 2 ఏళ్ల జైలు, రూ.5 వేల జరిమానా విధిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎం.వెంగయ్య తీర్పు చెప్పారు. ఈ మేరకు సోమవారం ఏసీబీ డీఎస్పీ ఎం.సుధాకరరావు వివరాలు తెలిపారు. ధవళేశ్వరానికి చెందిన శ్రీనివాసరెడ్డి 2003 ఆగస్టులో తన కాంట్రాక్టు లేబరు లైసెన్సు పొడిగింపు కోసం రాజమహేంద్రవరం కార్మికశాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో సంప్రదించాడు. అక్కడ సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న వేదాంతం భాస్కరనరసింహమూర్తి రూ.1,500 లంచం ఇవ్వమని ఒత్తిడి చేయడంతో శ్రీనివాసరెడ్డి అ.ని.శా అధికారులకు పట్టించాడు. విజయవాడ ఏసీబీ కోర్టులో కేసు వాదోపవాదాలు పూర్తయిన పిదప నిందితుడు భాస్కర నరసింహమూర్తిపై నేరారోపణ రుజువుకావడంతో అతడికి 2 సంవత్సరాల జైలు, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : రాచపల్లి అడ్డురోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఆటోను వెనుక నుంచి లారీ ఢీకొన్న ఘటన సోమవారం జరిగింది. ధర్మవరం కోల్డు స్టోరేజీలో పనిచేస్తున్న కూలీలు ఆటోలో మధ్యాహ్నం భోజనాలకు వస్తుండగా రాజమహేంద్రవరం వైపు వెళుతున్న లారీ ఢీకొంది. ఘటనలో ఆటోలోని నలుగురికి స్వల్ప గాయాలయ్యాయని ఎస్సై అశోక్ తెలిపారు. చికిత్స అనంతరం వారు ఇళ్లకు వెళ్లారన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



తన అనుచరులతో మాట్లాడుతున్న మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం



రోడ్డుపై బైఠాయించిన నాయకులతో మాట్లాడుతున్న సీఐ కాశీవిశ్వనాథం

పోలీసుల చట్రంలో కిర్లంపూడి



ముద్రగడ ఇంటిగేటు వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

కిర్లంపూడి, న్యూస్‌టుడే: కిర్లంపూడిలో మళ్లీ పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. ఏ సమయంలో ఎలాంటి పరిస్థితులు చోటు చేసుకుంటాయోనని పోలీసులు అప్రమత్తమయ్యారు. సోమవారం జిల్లా ఎస్పీ విశాల్ గున్ని కిర్లంపూడి పోలీసుస్టేషన్‌లో ఉండి స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారులను, సిబ్బందిని పర్యవేక్షించారు. వెయ్యిమంది పోలీసులను కిర్లంపూడిలో మోహరింపజేశారు. ఆదివారం ఆకస్మికంగా ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు బయలుదేరడంతో పోలీసు వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దీంతో మరోమారు ఇటువంటి అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతో పోలీసులు భారీగా మోహరించారు. జోరున వర్షం కురుస్తున్నప్పటికీ డీఎస్పీ స్థాయి అధికారులు ముద్రగడ నివాసగేటు వద్ద నిలబడి బందోబస్తు నిర్వహించారు. ఉదయం నుంచి ముద్రగడ ఇంటిలోకి ఎవరినీ అనుమతించలేదు. దీంతో స్థానిక సర్పంచి పెంటకోట నాగబాబు, ఐకాస నాయకుడు గుండా వెంకటరమణ, గౌతు చిన్న, చెక్కపల్లి సత్తిబాబు ఆదిన రాంబాబు, చల్లా సత్యనారాయణ తదితరులు గేటువద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసు అధికారులతో వాగ్వాదానికి దిగారు. తమ నాయకుడిని ఎందుకు కలవనివ్వరంటూ పోలీసులను నిలదీయడంతో వారిని వెనక్కి నెట్టివేశారు. దీనిపై ఆగ్రహించిన ముద్రగడ అనుచరులు వర్షంలో తడుస్తూ కిర్లంపూడి- సామర్లకోట ప్రధాన రహదారిపై బైఠాయించారు. జగ్గంపేట సీఐ కాశీవిశ్వనాథం వారిని సముదాయించి ముద్రగడ నివాసంలోకి అనుమతించారు. ప్రత్తిపాడు నుంచి కిర్లంపూడి మీదుగా సామర్లకోట వరకు ఉన్న ర.భ. ప్రధాన రహదారిలో పోలీసులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తిరిగి ఆంక్షలు విధించారు. రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనాన్ని వివరాలు సేకరిస్తున్నారు. ఒకే వాహనంలో బయట ప్రాంతం నుంచి ఎక్కువ సంఖ్యలో కిర్లంపూడి వైపు వచ్చేవారిని తిరిగి వెనక్కి పంపించారు. చెక్‌పోస్టుల వద్ద నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఎస్పీ విశాల్ గున్ని ఆదేశించారు. ప్రతి చెక్‌పోస్టువద్ద ఇద్దరు డీఎస్పీ స్థాయి అధికారులను నియమించారు. పాదయాత్రకు అనుమతి లేనికారణంగానే ముద్రగడను అదుపులోకి తీసుకుని కిర్లంపూడి స్టేషన్‌కు తరలించి ముందస్తు అరెస్టుచేసి ఆదివారం రాత్రి 1గంట సమయంలో వ్యక్తిగత పూచీకత్తుపై ఇంటివద్ద వదిలిపెట్టడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఐకాస నాయకులు, కాపుసంఘాల నాయకులు, జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పంతం నానాజీ తదితరులు అతికష్టంమీద ముద్రగడ నివాసంలోకి చేరుకుని ఆయనతో సమావేశం అయ్యారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ ఐకాస నాయకుడు నర్శే శివాజీ, జగ్గంపేట నియోజకవర్గ నాయకుడు గణేశుల రాంబాబు, పెద్దాపురం నియోజకవర్గ నాయకుడు గోపు అచ్యుతరామయ్య, కాలపురెడ్డి వీర్రాజు, దిడ్డి బాబూరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

భర్త హత్య కేసులో భార్య, ఆమె ప్రియుడికి జీవిత ఖైదు

రాజమహేంద్రవరం నేరవార్తలు: భర్తను హత్యచేసిన కేసులో భార్యకు, ఆమె ప్రియుడికి జీవిత ఖైదు విధిస్తూ రాజమహేంద్రవరంలోని ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి సి.యామిని సోమవారం తీర్పుచెప్పారు. 2011లో జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు వివరాలను ప్రస్తుత ఇన్‌స్పెక్టరు కాశీవిశ్వనాథం, ఎస్సై ఎండీ ఆలీఖాన్ తెలిపారు. కాట్రావులపల్లికి చెందిన తాతపూడి కుమారికి అదే గ్రామానికి చెందిన కందా నాగేశ్వరరావుతో వివాహేతర సంబంధం ఉండేది. ఈ నేపథ్యంలో కుమారికి, ఆమె భర్త వీరబాబుకు మధ్య తరుచూ గొడవలు జరిగేవి. భర్తను వదిలించుకుందామనే ఉద్దేశంతో కుమారి, ఆమె ప్రియుడు నాగేశ్వరరావు కలిసి వీరబాబును హత్యచేశారు. మృతుడి తండ్రి తాతపూడి అప్పారావు ఫిర్యాదు మేరకు అప్పటి జగ్గంపేట ఇన్‌స్పెక్టరు ఆర్.సుబ్రహ్మణ్యేశ్వరరావు కేసు నమోదు చేశారు. డీఎస్పీ కరణం కుమార్ దర్యాప్తు చేశారు. కేసు వాదోపవాదాలు పూర్తయిన పిదప నిందితులు కుమారి, నాగేశ్వరరావులపై నేరారోపణ రుజువుకావడంతో వారికి జీవిత ఖైదు, రూ.100 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరఫున సీహెచ్ సుభాషిణి వాదించారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

మరొకరికి తీవ్రగాయాలు, అంబులెన్స్ లేక ఆటోలో తరలింపు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే : గొల్లప్రోలు పట్టణంలోని 216 జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకవ్యక్తి మృతిచెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు.. సైకిల్‌పై వెళ్తున్న గొల్లప్రోలు కొత్తపేటకు చెందిన గాడా రామారావు, సింగం అప్పారావులను వెనుక నుంచి ఆర్టీసీబస్సు ఢీకొంది. ఈ దుర్ఘటనలో తీవ్రంగా గాయపడి అపస్మారకస్థితికి చేరిన గాడా రామారావు (60) కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. తీవ్రంగా గాయపడ్డ అప్పారావు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గొల్లప్రోలు ఏఎస్సై ప్రకాశరావు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు.



ఆటోలో క్షతగాత్రులను తరలిస్తున్న దృశ్యం

క్షతగాత్రుల తరలింపులో తీవ్రజాప్యం

గొల్లప్రోలులోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు స్థానికులు కొందరు 108కు ఫోన్ చేశారు. అయితే అప్పటికే అంబులెన్స్ మరోకేసు విషయమై కాకినాడకు వెళ్లినట్లు సిబ్బందితెలిపారు. చుట్టుపక్కల ఎక్కడా అందుబాటులో లేవని అధికారులు పేర్కొనడంతో కొంతసమయం నిరీక్షించాల్సి వచ్చింది. గొల్లప్రోలు పోలీసులు ప్రమాద ఘటనా స్థలానికి చేరుకుని ఆమార్గంలో వెళ్తున్న ఆటోను నిలిపి క్షతగాత్రులు ఇద్దరినీ ఇబ్బందికర పరిస్థితుల మధ్య ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన గాడా రామారావును ఆసుపత్రికి తరలింపులో జాప్యం వల్లే మృతిచెందినట్లు, ఇప్పటికైనా అధికారులు స్పందించి 108 అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరారు.



జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తులు

విత్తనోత్పత్తిలో అన్నదాతల ముందడుగు



రైతులకు అవగాహన కల్పిస్తున్న నరసింహం (దాచిన చిత్రం)

➢ ఈ ఏడాది 113 గ్రామాల్లో పథకం అమలు
➢ జిల్లాలోనే 59,325 టన్నుల వరి విత్తనాల ఉత్పత్తికి చర్యలు
➢ రైతులు తీసుకోక ఏపీ సీడ్స్ విత్తనాలు వెనక్కు..

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

సాగు ప్రారంభంలో విత్తనాల సమస్యతో సతమతమవుతున్న అన్నదాతలు ఆ సమస్యను అధిగమిస్తున్నారు. వ్యవసాయశాఖ చేపట్టిన విత్తనోత్పత్తి పథకంపై దృష్టిసారించి స్వయంగా వరి విత్తనాలు సిద్ధం చేసుకోవడంలో శిక్షితులయ్యారు. అందుకు నిదర్శనమే ఈ ఏడాది ఏపీ సీడ్స్ సంస్థ విత్తనాలను వ్యవసాయాధికారులు రాయితీపై అందించేందుకు సిద్ధం చేసినా వాటిని కొనుగోలు చేసేవారు సగానికి పైగా తగ్గిపోవడంతో తిరిగి వెనక్కి పంపించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో రానున్న ఏడాదిలో పూర్తి స్థాయిలో రైతులే విత్తనాలు సిద్ధం చేసుకునేలా వ్యసాయశాఖ ప్రత్యేకంగా దృష్టిసారించి మరిన్ని



వరి విత్తన పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

గ్రామాల్లో విత్తనోత్పత్తి పథకాన్ని అమలు చేయడానికి చర్యలు తీసుకోవడం శుభపరిమాణంగా భావించవచ్చు.

మండలానికి ఒకటి, రెండు గ్రామాల ఎంపిక..

జిల్లాలోని 64 మండలాల్లో విత్తనోత్పత్తి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నారు. ఈ పథకం ద్వారా మండలానికి ఒకటి నుంచి రెండు గ్రామాల చొప్పున ఎంపిక చేసి సుమారు 113 గ్రామాల్లో వరి విత్తనాలను రైతులే స్వయంగా ఉత్పత్తి చేసుకునేలా చర్యలు చేపట్టారు. ఒక్కో గ్రామంలో సుమారు 25 ఎకరాల చొప్పున ఈ పథకం ద్వారా సాగు చేస్తున్నారు. ఈ పథకంలో ఎంపిక చేసిన రైతులకు వ్యవసాయశాఖ 50 శాతం రాయితీపై విత్తనాలు అందించడమే కాకుండా పంట ప్రారంభం నుంచి ధాన్యం దిగుబడి వచ్చేవరకు స్థానిక వ్యవసాయాధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేస్తారు. అధికారుల సూచనల మేరకు అన్నదాతలు పంటను సాగు చేయాల్సిఉంది.

59 వేల టన్నుల ఉత్పత్తికి చర్యలు

విత్తనోత్పత్తి పథకం ద్వారా గత ఏడాది సుమారు 87 గ్రామాల్లో 2,175 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారు. దాంట్లో ఆరు గ్రామాల్లోని రైతులు ఉత్పత్తి చేసిన వరి విత్తనాలకు సంబంధించి 12 మంది రైతులకు విత్తనాలుగా ఉపయోగించవచ్చునని వ్యవసాయాధికారులు ధ్రువపత్రాలు జారీ చేశారు. మిగిలిన రైతులు పండించిన పంటలో సగానికి పైగా స్థానిక రైతులు విత్తనాలుగా ఉపయోగించి మంచి దిగుబడి సాధించడం విశేషం. ఈ ఏడాది 113 గ్రామాల్లో 2,825 ఎకరాల విస్తీర్ణానికి పెంచారు. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే సుమారు 59,325 టన్నుల వరి విత్తనాలను ఉత్పిత్తి చేసే అవకాశం ఉంది. దాంతో జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 2 లక్షల హెక్టార్లకు పైబడి వరి సాగుచేస్తుండగా రానున్న ఏడాదిలో ఈ పథకం ద్వారా పండించిన విత్తనాలతో సుమారు 1.97లక్షల ఎకరాలకు విత్తనాలను సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుంది.

తగ్గిన ఏపీ 'సీడ్స్' వినియోగం..

ఖరీఫ్ సీజన్‌లో విత్తనాల సమస్యను నివారించేందుకు ముందుగా వ్యవసాయశాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వరి పంట సాగుచేసే రైతులను గుర్తించి దానికి అనుగుణంగా ఏపీ సీడ్స్ ద్వారా వరి విత్తనాలను రాయితీపై అందించేందుకు సిద్ధం చేశారు. గుర్తించిన సాధారణ విస్తీర్ణంలో వరి సాగు చేస్తున్నప్పటికీ దానికి అనుగుణంగా ఏపీ సీడ్స్ నుంచి విత్తనాల కొనుగోలు జరగలేదు. దాంతో జిల్లావ్యాప్తంగా ఉన్న 18 వ్యవసాయ సబ్ డివిజన్లలో సిద్ధం చేసి సుమారు 270 టన్నుల విత్తనాలను తిరిగి పంపించడం విశేషం. తుని సబ్ డివిజన్ పరిధిలో విక్రయానికి ఉంచిన వాటిలో 19 టన్నుల మేర కొనుగోలుకు నోచుకోలేదు. వాటి స్థానంలో రైతులు ఈ పథకం ద్వారా సిద్ధం చేసుకున్న విత్తనాలు ఉపయోగించడం విత్తనోత్పత్తి పథకంపై పెరుగుతున్న ఆసక్తిని తెలియజేస్తోంది.

నిబంధనల ప్రకారం పండిస్తే ధ్రువపత్రాలు

విత్తనోత్పత్తి పథకంలో నిబంధనల ప్రకారం వరి సాగుచేసిన రైతులు నేరుగా వాటిని విత్తనాలుగా ఉపయోగించేందుకు అనుమతిస్తూ వారికి ధ్రువపత్రాలు అందిస్తున్నాం. ఈ విషయంలో రైతులు గతంలో కంటే మరింత ఆసక్తి చూపిస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు సూచించిన లక్ష్యానికి అనుగుణంగా ఈ ఏడాది విత్తనోత్పత్తి పథకం ద్వారా వరి విత్తనాలు సిద్ధం చేసేందుకు రైతులకు శిక్షణ ఇస్తున్నాం.



– ఎస్.నరసింహం, ఏడీఏ,
విత్తనోత్పత్తి పథకం రైతు
శిక్షణాధికారి

'బీసీలకు అన్యాయం చేస్తే సహించం'

అల్లవరం: విద్య, ఉద్యోగాల్లో బీసీలకు అన్యాయం జరిగితే సహించేంది లేదని బీసీ ఐకాస కన్వీనర్ కుడిపూడి సూర్యనారాయణరావు స్పష్టం చేశారు. మండలంలోని దేవగుప్తం గ్రామంలో సోమవారం బీసీ నాయకులతో సమావేశమైన ఆయన త్వరలో చేపట్టబోయే చలో అమరావతి కార్యక్రమానికి అధిక సంఖ్యలో బీసీలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కాపులను బీసీల్లో చేర్చినట్లయితే జాతీయ కమిషన్ ద్వారా ఏటా ప్రకటించే 60,000 నూతన ఉద్యోగాల్లో దాదాపు 50,000 ఉద్యోగాల్లో కాపులకే చెందుతాయని.. ఈ క్రమంలో బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ, ఐఐఎం సెంట్రల్ యూనివర్సిటీల్లో వందలాది సీట్లు ఆర్థికంగా వెనుకబడి ఉన్న బీసీ కులాలకు అందకుండా పోతాయన్నారు. ఈ సమావేశంలో కుడిపూడి అప్పారావు, సూర్యప్రకాశరావు, పెచ్చేట్టి ప్రసాద్, నాగేశ్వరరావు, బైరిశెట్టి నాగేశ్వరరావు, దొమ్మేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో నేటి ఓపీ సేవలు

బాలాజీ చెరువు(కాకినాడ): కాకినాడ ప్రభుత్వ సామాన్యాసుపత్రి(జీజీహెచ్)లో మంగళవారం అందుబాటులో ఉండనున్న ఓపీ సేవల వివరాలివి.

ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం	ఓపీ విభాగం	సేవలందించే రూం.నెం
నరాల వ్యాధులు	3	చర్మ, సుఖ వ్యాధులు	14
మెడికల్	4	చిన్నపిల్లలు	15
చంటిపిల్లల శస్త్రచికిత్స	5	చెవి, ముక్కు, గొంతు	16
ఛాతి, టీబీ	5ఎ	దంత సంబంధ సమస్యలు	17
ఎముకలు	9	నేత్ర సంబంధ సమస్యలు	18
జనరల్ సర్జరీ	10	కేన్సర్	64
సైకియాట్రి	10ఎ	ఫిజియోథెరపి	65
గర్భిణులు	11ఎ	నొప్పి నివారణ చికిత్స	66
స్త్రీల వ్యాధులు	11బి	ఏఆర్‌టీ ప్రసూతి	67

జీజీహెచ్‌లో వివిధ వైద్య సేవల మార్గ నిర్దేశానికి పర్యవేక్షణాధికారి భవంతి కింది అంతస్తులో సహాయ విభాగం ఉంది. రోగుల సహాయకులకు నామమాత్రపు ధరతో మధ్యాహ్న భోజన వసతి సుభోజనం పేరిట సర్జికల్ విభాగం వద్ద అందుబాటులో ఉంది. వార్డులు, ఇతర వైద్య సేవలందించే ప్రదేశాలలో అక్కడి సిబ్బంది లంచం కోరడం, ఇతర సమస్యలను నేరుగా అధికారులకు ఫిర్యాదు చేసేందుకు 98499 03871, 0884-2302003, 0884-2302158, 0884-2302002 నెంబర్లలో సంప్రదించవచ్చు. అమర్‌నాథ్ యాత్రికుల కోసం ఇచ్చే వైద్య ధ్రువీకరణ పత్రాలను సోమవారం నుంచి శనివారం మధ్య కార్యాలయ పనివేళల్లో మంజూరు చేస్తారు.

అక్రమ మద్యం అమ్మకం గుట్టురట్టు



మద్యం బాటిళ్లు, నిందితులను మీడియాకు చూపుతున్న అధికారులు

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో మద్యం నియంత్రణకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాలను బేఖాతరు చేస్తూ పలువురు గుట్టుచప్పుడు కాకుండా అమ్మకాలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. మద్యం అక్రమ అమ్మకాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న ఆబ్కారీ అధికారులు వారి నుంచి భారీగా మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ వివరాలను అబ్కారీశాఖ పర్యవేక్షణాధికారి, సహాయ పర్యవేక్షణాధికారి ఆధ్వర్యంలో ఈఎస్‌టిఎఫ్ సీఐ జి.వెంకటలక్ష్మి వెల్లడించారు. ఆమె తెలిపిన వివరాలమేరకు... కాకినాడ సాంబమూర్తి నగర్ 5వ వీధిలోని ఓ డాబా ఇంట్లో ఇద్దరు వ్యక్తులు గుట్టుచప్పుడు కాకుండా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఆ ప్రాంత వీఆర్‌వో కోరుమిల్లి శ్రీనివాస్ సాయంతో దాడులు నిర్వహించి నిందితుల వద్ద నుంచి 480 మద్యం సీసాల స్వాధీనం చేసుకున్నారు. ఆ మద్యం సీసాలను స్థానికంగా ఓ దుకాణం నుంచి తీసుకొచ్చినట్లు నిందితులు శివరామకృష్ణ, అయ్యప్పస్వామిలు అధికారులకు తెలిపారు. నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న మద్యం ధర సుమారు రూ.50 వేలని సీఐ అన్నారు. నిందితులిద్దరిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

ఆడిటోరియం పీఆర్‌కు అంకితం

విజ్ఞానం శక్తివంతమైన ఆయుధం: బీవీఆర్ మోహన్‌రెడ్డి

భానుగుడిసెంటర్, న్యూస్‌టుడే : పీఆర్ ప్రభుత్వ కళాశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సైయింట్ ఐటీ సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి పేరున నిర్మించిన ఆడిటోరియం అంకితోత్సవ సభ సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 సంవత్సరాల క్రితం ఈ కళాశాలలో తాను పీయూసీ చదివానన్నారు. పదో తరగతి నుంచి బీటెక్ వరకు ఎనిమిది సంవత్సరాలపాటు కాకినాడ నగరంలో తన విద్యాభ్యాసం కొనసాగిందన్నారు. విజ్ఞానం శక్తివంతమైన ఆయుధమని ఈ దిశగా విద్యార్థులు దిశానిర్దేశం చేసుకోవాలని సూచించారు. కళాశాల పూర్వవిద్యార్థి అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డి.నళినిమోహన్ మాట్లాడుతూ మనదేశంలో మూడోవంతు జనాభా యువతేనని, అనేక దేశాలు మన యువశక్తిని చూసి భయపడుతున్నాయన్నారు. మనం అభివృద్ధి చెందుతూ ఎదుటివారి అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోగంటి వెంకటరత్నం, సంఘ అధ్యక్షులు కె.భామిరెడ్డి, వైఎస్ మూర్తి, హరనాథ్, బి.సుబ్బారావు, డాక్టర్ గొడవర్తి సత్యమూర్తి, వేదుల శిరీష, వి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ చప్పిడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో హాజరైన బీవీఆర్ మోహన్‌రెడ్డి, తదితరులు

ప్రతిభ

Junior Inter

STUDY PLAN

Physics

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,

  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_v.\Delta T$

  iv) $PV = nRT$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant

$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle (Ω)

$= \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi \text{ Steradian.}$$

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)

★ In calculating the errors in series combination of two springs, use the formula


$$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$$

(obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula $S = tv$.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration

$\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_s.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

☛ Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. $(10 \times 2 = 20$ marks)

☛ Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. $(6 \times 4 = 24$ marks)

☛ Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. $(8 \times 2 = 16$ marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).
(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).
(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).
(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్‌సైట్: **www.sscsr.gov.in**

సొంతింటి కల.. సాకారమవుతున్న వేళ!

జిల్లావ్యాప్తంగా ఊపందుకున్న గృహ నిర్మాణం

న్యూస్‌టుడే, తుని

జీవితంలో ఓ మంచి ఇల్లు కట్టుకుని స్థిరపడాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అనేక మంది పేదలు తగిన ఆర్థిక స్థోమతలేక తమ కలను సాకారం చేసుకోలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సామాన్యులకు ప్రతి ఒక్కరికీ సొంత గూడు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుని అనేక పథకాలను అమలు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, అందరికీ ఇళ్లు, ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం తదితరాల ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఒక్క తుని పట్టణంలోనే జిల్లాలో ఇతర పట్టణాలు, నగరాలకు లేని విధంగా 2016-17 ఆర్థిక సంవత్సరంలో 5,098 ఇళ్లను ప్రభుత్వం కేటాయించింది. వీటిలో తొలి విడతగా సొంత స్థలాలున్న 1,143 మందికి ఇళ్లు నిర్మించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఒక్కో గృహ నిర్మాణానికి రూ. 2.50 లక్షలు చొప్పున మంజూరు చేశారు. ప్రతి ఇంటినీ 323 చదరపు అడుగుల్లో నిర్మిస్తుండగా రెండు గదులు, వంట గది, హాలు, మరుగుదొడ్డి ఉండేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. పెరిగిన సామగ్రి ధరలతో ఇంకొంత మొత్తం సొంతంగా వ్యయం చేయాల్సివస్తున్నా.. పక్కా ఇంటికోసం లబ్ధిదారులు భరిస్తున్నారు. గతంలో ప్రభుత్వాలు గృహ నిర్మాణానికి మంజూరు చేసిన మొత్తం కంటే రెట్టింపు ప్రస్తుత ప్రభుత్వాలు ఇస్తుండటంతో లబ్ధిదారులు ఉత్సాహంగా అడుగేస్తున్నారు. ఇప్పటికే 170 ఇళ్ల పూర్తికాగా పలువురు గృహ ప్రవేశాలు కూడా చేశారు. జిల్లాలోని పట్టణాల్లో ఇంకా 19,242 ఇళ్ల నిర్మాణానికి క్షేత్రస్థాయిలో సన్నాహాలు చేస్తున్నారు.

జిల్లాలోని నగరాలు, పట్టణాల్లో ఇలా...

ప్రాంతం	లబ్ధిదారుల సంఖ్య
కాకినాడ	4,608
రాజమహేంద్రవరం	4,200
మండపేట	4,064
పెద్దాపురం	1,724
అమలాపురం	1,636
పిఠాపురం	894
సామర్లకోట	1,048

ఎంపిక చేసిన లబ్ధిదారులకు సొంత ఇల్లు కట్టించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. వీరికి జీ ప్లస్ 3 విధానంలో ఇళ్లు నిర్మించడానికి స్థల సేకరణ కూడా పూర్తిచేసి, తదుపరి ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. దాంతో ఆయా ప్రాంతాల్లోని లబ్ధిదారులు వేయికళ్లతో తమ సొంతిల్లు ఎప్పుడు పూర్తయ్యి అందుబాటులోకి వస్తుందోనని వేచిస్తున్నారు. ఒకే చోట భారీగా గృహ సముదాయ నిర్మాణం జరుగుతుండటంతో ఆయా పట్టణాలు, నగరాల్లో పలు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోనున్నాయి. మరోపక్క పేదలుంటున్న పూరిపాకలు, షెడ్లు, గుడారాల వంటివి మాయమై మురికివాడల్లో పరిస్థితులు మారనున్నాయి. శ్రమజీవుల జీవితాల్లో వెలుగులు రానున్నాయి.



తుని పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఇల్లు

మూషిక వాహనంపై బొజ్జ గణపయ్య

యానాం, న్యూస్‌టుడే: యానాంలో కొలువు తీరిన లక్ష్మీగణపతి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మూషిక వాహనోత్సవం నిర్వహించారు. సన్నటి వాన చినుకులు నడుమ విఘ్నాధిపతియైన బొజ్జ గణపయ్య చక్కటి అలంకారంతో యానాం పురవీధుల్లో మేళతాళాలతో నగర విహారం చేశారు. వాహనోత్సవంలో ఉత్సవదారుడు కోలవెన్ను సత్యరుషి దంపతులు, ఆలయ సముదాయ కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమాశంకర్, కార్యదర్శి ఆకుల నాగేశ్వరరావు, కొంకిపూడి గాంధీ, బ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షుడు పెద్దింటి లక్ష్మణప్రసాద్, పైడికొండల వీరాస్వామి, లద్దిక నాగేశ్వరరావు, అట్లూరి శివసుబ్రహ్మణ్యం, చెక్కా మల్లిబాబు బృందం పాల్గొన్నారు.



మూషిక వాహనంపై విఘ్నాధిపతి

బాస్కెట్‌బాల్ పోటీల్లో జిల్లా జట్టు విజయం

లేపాక్షి, న్యూస్‌టుడే: అనంతపురం జిల్లా లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజులుగా నిర్వహించిన ప్రాంతీయ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. పోటీలకు దక్షిణ భారతదేశంలోని కాలికట్, చిత్రదుర్గ, తూర్పుగోదావరి, ఎర్నాకులం, హసన్, కొప్పల్, మెదక్, కరైకల్ క్లస్టర్ల నుంచి 350 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో మొదటి నుంచి అన్ని విభాగాల్లో ప్రతిభ చాటిన తూర్పుగోదావరి క్లస్టర్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సాధించారు. బాలురు అండర్-19, అండర్-17, అండర్-14 విభాగంలో తూర్పు గోదావరి, బాలికలు అండర్-19 విభాగంలో ఎర్నాకులం, అండర్-17, అండర్-14 విభాగంలో తూర్పుగోదావరి క్లస్టర్ పరిధిలోని విద్యాలయాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వీరికి బాస్కెట్‌బాల్ కోచ్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనిలు బహుమతులు అందించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని గెలుపుకు నాందిగా తీసుకోవాలని బాస్కెట్‌బాల్ కోచ్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనిలు పేర్కొన్నారు. ప్రాంతీయ స్థాయి బాస్కెట్‌బాల్ ముగింపు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ భాస్కర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు సర్వప్రగతి కేంద్రాలుగా అభివర్ణించారు. అనంతరం విద్యాలయ సిబ్బంది అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రిన్సిపల్ కాశయ్య, వైస్ ప్రిన్సిపల్ మల్లికార్జున పాల్గొన్నారు.



సదస్సులో ప్రసంగిస్తున్న ఆచార్య టేకి

అంతర్జాతీయ సదస్సులో 'నన్నయ' ఆచార్యుడు టేకి

రాజానగరం, న్యూస్‌టుడే: ఇండోనేషియాలోని బాలిలో ఈనెల 23, 25వ తేదీల్లో జరిగిన అంతర్జాతీయ సదస్సుకు ఆహ్వానితులుగా నన్నయ విశ్వవిద్యాలయం మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యుడు ఎస్. టేకి హాజరయ్యారు. స్థిర, సామాజిక, ఆర్థికాభివృద్ధిలో ప్రకృతి సిద్ధ పర్యాటక రంగం ప్రాధాన్యం అనే అంశంపై ఆయన పరిశోధక ప్రసంగం చేశారు. ఆ వివరాలను సోమవారం ఆయన స్థానిక విలేకరులకు వివరించారు. సదస్సులో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 200 మంది పరిశోధకులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ప్రపంచాభివృద్ధికి సంబంధించిన అంశాల్లో స్థిర, సామాజిక ఆర్థికాభివృద్ధి అనేది ముఖ్యమైన అంశంగా తన ప్రసంగంలో పేర్కొన్నానన్నారు. ప్రకృతి సిద్ధ పర్యాటక రంగం అభివృద్ధి చెందడం ద్వారా అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసీల జీవన ప్రమాణాలను మెరుగుపర్చవచ్చని వివరించానన్నారు. ఇందులో భాగంగా మారేడుమిల్లి ప్రకృతి సిద్ధ పర్యాటక ప్రాజెక్ట్ (వనవిహారి) ఆదివాసీ, అటవీ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా ఆదాయంతోపాటు ఆదివాసీలు అడవులలో లభ్యమయ్యే ఉత్పత్తులను సేకరించి ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చన్నారు. ఇలాంటి ప్రాజెక్ట్‌లు ప్రపంచ వ్యాప్తంగా ప్రవేశపెట్టడం ద్వారా ఆయా దేశాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతాయని వివరించానన్నారు. ఆచార్య టేకిని విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎం. ముత్యాలునాయుడు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

మన్యంలో విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం

➠ గిరిజనాభివృద్ధిపై ముఖ్యమంత్రికి నివేదిక ➠ శాసనసభ ఎస్టీ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చర్యలు చేపట్టారని శాసనసభ ఎస్టీ కమిటీ ఛైర్మన్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశమందిరంలో జేసీ ఎ. మల్లికార్జున అధ్యక్షతన జిల్లా స్థాయి అధికారులతో గిరిజనాభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెన్సీలో పలు శాఖలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని కమిటీ ఛైర్మన్, పోలవరం ఎమ్మెల్యే ఎం. శ్రీనివాసరావు సమీక్షించారు. గిరిజనుల సంక్షేమం పట్ల అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఏజెన్సీలో కులధ్రువీకరణ పత్రాల జారీలో అధికారులు జాప్యం చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని గిరిజనుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదన్నారు. ఏజెన్సీలో నేటికీ 37శాతమైనా అక్షరాస్యత లేకపోవడం గమనార్హమన్నారు. ప్రభుత్వం ప్రత్యేకించి విద్య, వైద్య రంగాలకు అధిక సంఖ్యలో నిధులను వెచ్చిస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో అధికారులు ఆ నిధులను సక్రమంగా వినియోగించి గిరిజనాభివృద్ధికి పాటుపడాలన్నారు. ఏజెన్సీలో గుర్తించిన సమస్యలపై నివేదిక తయారు చేసి కమిటీ సభ్యుల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామన్నారు. ఏజెన్సీలో గిరిజనులు అనారోగ్యంతో మృతి చెందుతున్నా వైద్యాధికారుల్లో ఎటువంటి చలనం లేదని, ప్రస్తుత సీజన్‌లో ఎన్ని వైద్యశిబిరాలను నిర్వహించారని ఎస్టీ కమిటీ సభ్యురాలు, ఎమ్మెల్సీ టి. రత్నాభాయి అధికారులను నిలదీశారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయమైన ప్యాకేజీ చెల్లించడంలో అధికారులు విఫలమయ్యారని కమిటీ సభ్యురాలు, ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ఆరోపించారు. ఏజెన్సీలో గిరిజన యువతకు మెరిట్ ప్రకారం ఉద్యోగాలను కల్పించాలని ఎమ్మెల్సీ రాము సూర్యారావు కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. పర్యటనలో భాగంగా నరసాపురం పీహెచ్‌సీని సందర్శించి రోగులతో మాట్లాడారు. అనంతరం సీతపల్లి బాపనమ్మతల్లి ఆలయంలో పూజలను నిర్వహించారు. అనంతరం స్థానిక వైటీసీని సందర్శించారు. ఏపీఆర్ బాలికల పాఠశాలను సందర్శించి పిల్లలతో మాట్లాడారు. కార్యక్రమంలో కమిటీ సభ్యుడు, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ పీవోలు ఏఎస్ దినేష్‌కుమార్, జి. చినబాబు, డీఎఫ్‌వో నందని సలారియా, డీఎంహెచ్‌వో చంద్రయ్య, జడ్పీ సీఈవో పద్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఏపీఆర్ బాలికల పాఠశాలలో పిల్లలతో మాట్లాడుతున్న శాసనసభ ఎస్టీ కమిటీ ఛైర్మన్, సభ్యులు

రిజర్వేషన్ పెంచాలని వినతి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: షెడ్యూల్ తెగల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర శాసన సభ ఎస్టీ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసరావు అన్నారు. ఏజెన్సీ ప్రాంతం రంపచోడవరం పర్యటనలో భాగంగా సోమవారం కమిటీ రాజమహేంద్రవరం చేరుకుంది. నగరంలోని ఓ హోటల్‌లో బస చేసిన కమిటీని వివిధ సంఘాల నాయకులు కలుసుకుని వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్రంలో దళితులకు 18 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో విన్నవించారు. 70 సంవత్సరాల నుంచి 15 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారని, ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా రిజర్వేషన్ పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బేతాళ వెంకటేశ్వరరావు, బొర్రా సుబ్బారావు, యర్రా రామకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.